# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 16-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:71 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### సజ్జల భార్గవ్‌రెడ్డికి సుప్రీంకోర్టులో నిరాశ

వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సజ్జల భార్గవ్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించలేదు. తనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీల నిరోధక చట్టం కేసుకు సంబంధించి మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం తక్షణమే ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు.

### టీటీడీకి ఎన్నారై భారీ విరాళం

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ట్రస్ట్‌కు అమెరికాలోని బోస్టన్‌కు చెందిన ఎన్నారై భాగవతుల ఆనంద్ మోహన్ భారీ విరాళం ఇచ్చారు. ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.1,00,01,116, ఎస్వీ విద్యాదాన ట్రస్ట్ కు రూ.10,01,116, ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్ కు రూ.10,01,116, ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్ కు రూ.10,01,116 లు విరాళం అందజేశారు.

# పాకిస్థాన్‌తో చర్చలు కేవలం ఉగ్రవాదంపైనే...



**- పాకిస్థాన్‌తో చర్చలు కేవలం ఉగ్రవాదంపైనే ఉంటాయని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టీకరణ**
**- ఆపరేషన్ సిందూర్ ద్వారా కీలక లక్ష్యాలను భారత్ సాధించిందని వెల్లడి**
**- పహల్గామ్ దాడి తర్వాత భారత్‌కు విస్తృత అంతర్జాతీయ మద్దతు లభించిందన్న జైశంకర్**
**- పాక్ అణుకేంద్రాలను అంతర్జాతీయ పర్యవేక్షణకు అప్పగించాలన్న రాజ్‌నాథ్ సింగ్**

న్యూఢిల్లీ,మే15,(నిజం చెపుతాం) పాకిస్థాన్‌తో భవిష్యత్తులో ఎలాంటి చర్చలు జరిగినా అవి కేవలం ఉగ్రవాదానికి సంబంధించిన అంశాలపైనే ఉంటాయని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ గురువారం స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాద మౌలిక సదుపాయాలను విజయవంతంగా ధ్వంసం చేశామని, నిర్దేశించుకున్న లక్ష్యాలను భారత్ సాధించిందని ఆయన నొక్కిచెప్పారు.ఢిల్లీలో హోండురాస్ రాయబార కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. "పాకిస్థాన్‌తో చర్చలు ఉగ్రవాదంపైనే ఉంటాయని ప్రధానమంత్రి చాలా స్పష్టంగా చెప్పారని నేను భావిస్తున్నాను. పాకిస్థాన్ అప్పగించాల్సిన ఉగ్రవాదుల జాబితా ఉంది, వారు ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మూసివేయాలి. వారికేం చేయాలో తెలుసు. ఉగ్రవాదంపై ఏం చేయాలో వారితో చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అవే ఆచరణ సాధ్యమైన చర్చలు" అని జైశంకర్ తెలిపారు.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది అమాయక పౌరుల మృతికి కారణమైన దారుణమైన ఉగ్రదాడి తర్వాత భారత్‌కు అంతర్జాతీయంగా విస్తృత మద్దతు లభించిందని ఆయన గుర్తుచేశారు. ఈ దాడికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా (ఎల్ఈటీ) అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించింది. "చాలా మంది మంత్రులు, నాయకులు ప్రధానమంత్రికి ఫోన్ చేశారు, నాకు కూడా పలువురు మంత్రులు ఫోన్ చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిని బాధ్యులను చేయాలని భద్రతా మండలి తీర్మానం స్పష్టంగా పేర్కొంది. మే 7వ తేదీ ఉదయం, ఆపరేషన్ సిందూర్ ద్వారా తీసుకున్న చర్యలతో మేము వారిని బాధ్యులను చేశాం" అని జైశంకర్ వివరించారు.

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు..

అంతకుముందు శ్రీనగర్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, దేశంలో ఎలాంటి ఉగ్రదాడి జరగనంత వరకే ప్రస్తుత కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ గౌరవిస్తుందని స్పష్టం చేశారు. పాకిస్థాన్ అణుకేంద్రాలను అంతర్జాతీయ పర్యవేక్షక సంస్థ ఆధీనంలోకి తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు.



# యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ప్రపంచ సుందరీమణులు

**- అఖండ దీపారాధన మండపంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి హాజరు**
**- ప్రపంచ సుందరి పోటీదారుల పర్యటనతో కట్టుదిట్టమైన భద్రత**
**- పోచంపల్లిని సందర్శించిన 25 ఆఫ్రికా దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు**

మే15,(నిజం చెపుతాం) భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం సాయంత్రం మిస్ వరల్డ్ పోటీదారులు దర్శించుకున్నారు. ఆలయ అతిథి గృహం నుంచి ప్రత్యేక బ్యాటరీ వాహనాల్లో కొండపైకి చేరుకున్న ఈ సుందరీమణులు, అఖండ దీపారాధన మండపంలో జరిగిన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి (ఏఈవో) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. సుందరీమణుల పర్యటన సందర్భంగా అక్టోపస్, తెలంగాణ స్పెషల్ పోలీస్ దళాలు, ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# కలెక్టర్ సాబ్ జర దేకో ఇదర్....

**- గొమ్ముగూడెం,కుదునూరు, రేగుంట, గొల్లగూడెం కేంద్రంగా సొసైటీ ర్యాంపులా? డి సిల్టింగ్ ర్యాంపులా ?**
**-సీసీ కెమెరాలేవి?**
**-నిద్రమత్తులో మైనింగ్ టిజిఎండిసి అధికారులు**
**-తెలంగాణ ఇసుకపై వాలిన ఆంధ్ర గద్దలు**



చర్ల,మే15(నిజం చెపుతాం) ఉమ్మడి ఖమ్మం బ్యూరో:సీఎం ఆదేశాలు అందుకున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు చర్ల మండలంలోని ఇసుక ర్యాంప్ ల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.రెండుమూడు రోజులకోసారి ర్యాంపుల్లో ప్రత్యేక్షమై ఇసుకాసురుల్లో గుబులు పుట్టించారు.అక్రమాలు అక్రమార్కుల ఆటలు కట్టించే విధంగా దగ్గరుండి పర్యవేక్షించారు.దీంతో ఇసుక ర్యాంప్ ల్లో జరుగుతున్న అక్రమాలకు ఎక్కడికక్కడ చెక్ పడిందనే చెప్పాలి!ఇదంతా గతం! కట్ చేస్తే షరామామూలే మళ్ళీ ఎప్పటిలాగే ఇసుక మాఫియా బరితెగింపులకు గోదారమ్మ ఘోషిస్తోంది! భారీ యంత్రాలతో గోదావరి గర్భంను అక్రమార్కులు చీల్చి చెండాడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది క్యూబిక్ మీటర్ల ఇసుకను అమ్మేందుకు పథకం పన్నుతున్నారు.వివరాల్లోకి వెళితే గొమ్ముగూడెం కేంద్రంగా కొత్తగట్ల ట్రైబల్ మహిళా సొసైటీ పేరిట ఇసుక ర్యాంప్ మంజూరు అయ్యింది.అయితే సొసైటీ నిబంధనల ప్రకారం మనుషులతో ట్రక్టర్ల ద్వారా ఇసుకను డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉండగా సదరు రైజింగ్ కాంట్రాక్టర్ నిభందనలు విరుద్ధంగా గోదావరిలో జేసిబి యంత్రాలు పెట్టి టిప్పర్ల ద్వారా ఇసుక డంపింగ్ చేపట్టాడు.తామేమీ తక్కువ అన్నట్లు కుదునూరు సొసైటీ ఇసుక ర్యాంప్ సైతం ఇదే తరహాలో డంపింగ్ చేపట్టారు.తమ ఇసుక అమ్మాకాలకు కరకట్టను కేంద్రంగా ఎంచుకున్నారు.గత పదిహేను రోజులుగా ఈ తతంగం జరుగుతున్న ఈ సారి ఏ అధికారి సైతం ఇటువైపు చూడడం లేదు ఏ కలెక్టర్,ఏ ఎస్పీ ఆకస్మికంగా తనిఖీలు చెయ్యడం లేదు!




# మా జోలికి వస్తే మాత్రం సహించేది లేదు

**- ఉత్తమ కార్యకర్తలతో లోకేశ్ సమావేశం**
**- పార్టీ కేడర్ ఎర్ర బుక్ గురించి అడుగుతున్నారని వెల్లడి**
**- వేధించిన వారి వివరాలు తమ వద్ద ఉన్నాయన్న మంత్రి**

అమరావతి,మే15,(నిజం చెపుతాం) తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను గత ప్రభుత్వ హయాంలో ఇబ్బందులకు గురిచేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలు తరచూ 'రెడ్ బుక్' గురించి ప్రస్తావిస్తున్నారని గుర్తు చేస్తూ, తమ కార్యకర్తలను వేధించిన వారి వివరాలు తమ వద్ద ఉన్నాయని, వారిపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. "నేను ఎవరితోనూ అనవసరంగా గొడవలు పెట్టుకోను, కానీ మా జోలికి వస్తే మాత్రం సహించేది లేదు" అని లోకేశ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# కాల్పుల విరమణపై కీలక నిర్ణయం తీసుకున్న భారత్-పాక్


**- భారత్-పాక్ సరిహద్దుల్లో కాల్పుల నిలుపుదల పొడిగింపు**
**- ఇరు దేశాల డీజీఎంఓల మధ్య మే 10 నాటి ఒప్పందం కొనసాగింపు**
**- విశ్వాసం పెంపొందించే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం**
**- సరిహద్దుల్లో అప్రమత్తత స్థాయిని తగ్గించడం లక్ష్యం**
**- పరిస్థితులు మెరుగుపడ్డాక తదుపరి సమాచారం అందిస్తామన్న అధికారులు.**



భారతదేశం, పాకిస్థాన్ మధ్య సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలను తగ్గించే దిశగా మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సరిహద్దుల వెంబడి పరస్పర సైనిక చర్యలను నిలిపివేస్తూ ఇటీవల కుదిరిన ఒప్పందాన్ని పొడిగించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఈ మేరకు రెండు దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయి అధికారుల మధ్య అవగాహన కుదిరింది.మే 10వ తేదీన ఇరు దేశాల డీజీఎంఓల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు సరిహద్దుల్లో కాల్పుల విరమణ అమలవుతోంది. తాజాగా, ఈ ఒప్పందాన్ని మరింత కాలం కొనసాగించాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇరు దేశాల మధ్య విశ్వాసం పెంపొందించే చర్యలను కొనసాగించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# టర్కీలో భూకంపం...

**- టర్కీలో గురువారం 5.1 తీవ్రతతో భూకంపం.**
**- కులుకు 14 కి.మీ. దూరంలో భూకంప కేంద్రం.**
**- రాజధాని అంకారాలోనూ ప్రకంపనల ప్రభావం.**



టర్కీలో భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం సుమారు 3:46 గంటలకు భూమి కంపించినట్టు స్వతంత్ర శాస్త్రీయ సంస్థ ఈఎంఎస్‌సి వెల్లడించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.1గా నమోదైంది. కులు నగరానికి ఈశాన్యంగా 14 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు.

# హైదరాబాద్, ముంబైలలో ఈడీ సోదాలు..

**- ముంబై వసాయి విరార్ కార్పొరేషన్ (వీవీఎంసీ) స్కామ్‌పై ఈడీ దర్యాప్తు వేగవంతం**
**- ముంబై, హైదరాబాద్ సహా 13 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు**
**- రూ.9.04 కోట్ల నగదు, రూ.23.25 కోట్ల విలువైన బంగారం, వజ్రాలు స్వాధీనం**



ముంబైకి చెందిన వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ (వీవీఎంసీ) పరిధిలో వెలుగుచూసిన భారీ కుంభకోణంపై ఈడీ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గురువారం అధికారులు కీలక ముందడుగు వేశారు. ముంబై, హైదరాబాద్ నగరాలతో పాటు మొత్తం 13 ప్రాంతాల్లో ఏకకాలంలో విస్తృత సోదాలు నిర్వహించారు.

# పేరుకే మినరల్.. అంతా జనరల్.

**-నో ల్యాబ్...నో టెస్టింగ్.**
**- ఎర్రబెల్లిగూడెంలో అక్రమ మినరల్ వాటర్ దందా.**
**-అనుమతి లేకుండానే నడుస్తున్న వాటర్ ప్లాంట్.**
**-ప్రజల ఆరోగ్యంతో చెలగాటం**
**-వాటర్ తాగి మోకాళ్ళ నొప్పులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు.**
**-చోద్యం చూస్తున్న అధికారులు.**
**-అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామస్తులు.**

మహబూబాబాద్ కేరళ ప్రతినిధి, మే15, (నిజం చెప్తాం న్యూస్).మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెంలో శ్రీ వెంకటేశ్వర మినరల్ వాటర్ ప్లాంట్ ఇష్టారాజ్యంగా నడుస్తోంది. అనుమతి లేకుండానే గత నాలుగేళ్లుగా ఈ అక్రమ మినరల్ వాటర్ ప్లాంట్ దందా సాగిస్తున్నారు. పేరుకే మినరల్ ప్లాంట్ కానీ అంతా జనరల్ వాటర్ తో దందా సాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎలాంటి జిపి అనుమతులు, ఐ ఎస్ ఐ ప్రమాణాలు, వాటర్ టెస్టింగ్ టెస్టింగ్ కోసం ల్యాబ్ టెక్నీషియన్ తీసుకోకుండానే వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని గ్రామస్తుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. అపరిశుభ్ర క్యాన్‌లలో క్వారీలకు, గ్రామస్తులకు సరఫరా చేసిరోజుకు రూ వేలల్లో, నెలకు లక్షల్లో వ్యాపారం చేస్తున్నారని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా మినరల్ వాటర్ వ్యాపారం నిర్వహిస్తున్నా, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నా పట్టించుకునే నాధుడు లేడని స్థానికులు వాపోతున్నారు. గత నాలుగేళ్లుగా నీళ్ల వ్యాపారం జరుగుతున్నా స్థానిక పంచాయితీ సెక్రటరీ గాని లేదా అధికారులు గాని ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్లాంట్ల ఏర్పాటుకు నిబంధనలు వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నిర్దేశించిన ప్రమాణాలు పాటించాల్సి ఉంటుంది. మినరల్ వాటర్ ప్లాంట్‌ల ఏర్పాటుకు పలు శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. మొదట పరిశ్రమలశాఖ, ఫుడ్‌సెక్యూరిటీ, విద్యుత్‌శాఖ, మున్సిపల్ లేదా సంబంధిత గ్రామ, మండల అధికారుల అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఐ ఎస్‌ఐ, గ్రౌండ్ పొల్యూషన్ శాఖ ఇలా మొత్తం 6 అనుమతులు పొందాల్సి ఉంటుంది. అదేవిధంగా నీటిని డబ్బాలలో నిం పే ముందు డబ్బాలను శుభ్రం చేయాలి. శుద్ధిచేసేటప్పుడు ఫ్రీ జర్ ఫిల్టరింగ్‌తో నీటిలో ఎలాంటి మలినాలు లేవని నిర్ధారణ అయ్యేంత వరకు ప్రతి రెండు నిమిషాలకు ఒకసారి నీటిని ప రీక్షించాలి. మలినాలు, బ్యాక్టీరియా లేకుండా శుద్ధిచేసే మెంబ్రియాలను వాడాలి. నీటిలో ఫ్లోరెట్‌శాతం 1.0 మిల్లీ గ్రాములలోపు ఉండేలా చూసుకోవాలి.కన్నెత్తి చూడని అధికారులుఎర్రబెల్లిగూడెంలో అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి యథేచ్ఛగా సాగుతున్నా.. అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడడంలేదు. నిబంధనలు పాటించకుండా నీళ్ల వ్యాపారం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రా



మ, మండల, తాలూకా స్థాయిలలో రాజకీయ నేతల ఒత్తిళ్లు నెలనెలా తాయిళాలు అందుకొంటున్న అధికారులు ఇవేమీ పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. వేసవి రాగానే వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నెలనెలా భారీగా మామూళ్లు అందజేయడం వల్లే అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. తనిఖీలు చేయాల్సిన శాఖల అధికారులు సైతం గమ్మున ఉంటున్నారం టే మామూళ్లు ఏ స్థాయిలో అందుతున్నాయో అర్థమవుతోంది. జిల్లా స్థాయి కమిటీ అనుమతితో ప్లాంట్లను ఏర్పాటు చేయాల్సి ఉండగా గల్లీస్థాయిలోనే వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు అనారోగ్యం బారినపడే అవకాశం ఇంకా ఎంతైనా ఉందని, బ్యాక్టీరియా వృద్ధి చెంది గొంతు నొప్పి, కలరా, ఇతర వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వైద్యు లు చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా అనుమతిలేని ఈ వా టర్ ప్లాంట్ పై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి బరిలో సల్మాన్ నిలుస్తాడా



కొత్తగూడ మండల రిపోర్టర్ మే 15(నిజం న్యూస్)కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సల్మాన్ పాషా కు అవకాశం కల్పించాలని కోరుతూ నేడు మండల కేంద్రం లో నిర్వహించిన పార్టీ సంస్థాగత కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు అయిన రవళి రెడ్డి లకు సల్మాన్ నామినేషన్ పత్రాన్ని అందజేశారు.సల్మాన్ 2004 నుండి 2008 వరకు ఉమ్మడి కొత్తగూడ మండలానికి ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడిగా పనిచేసినట్లు, 2009 నుండి 2012 వరకు యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎన్నికైనట్లు ,మరియు 2014 నుండి 2016 వరకు యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ అధ్యక్షుడిగా పని చేసి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసినట్లు గా .మారిన రాజకీయ పరిణామాలకు దీటుగా కాంగ్రెస్ పార్టీ కి అనుబంధగానే ఉంటూ పార్టీ లో క్రియాశీలం గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.పార్టీ కి విదేయుడిగా ఉంటూఒక జర్నలిస్ట్ యూనియన్ కు అధ్యక్షుడిగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో భాగంగా తన నామినేషన్ ను పార్టీ పరిగణనలోకి తీసుకుని,అవకాశం ఇస్తే ఎల్లపుడూ పార్టీ కి కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు.ఏది ఏమైనా నికార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఐన సల్మాన్ కు అధిష్ఠానం అవకాశం కల్పిస్తుందా లేదా అనేది వేచి చూడాలి మరి.

# కాళేశ్వరం త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు





జయశంకర్ భూపాలపల్లి, మహదేవపూర్ (నిజం చెపుతాం) మే 15:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వేద మంత్రోఛ్చారణలతో మారుమోగుతోంది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి సంగంమంలో ఉదయం 5.44 నిమిషాలకు పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు వేకువ జామునే త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేశారు. త్రివేణి సంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ స%శీ%ప్రదాయానికే పరిమితమైన సరస్వతి పుష్కరాలు ఈ సారి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. గోదావరి, ప్రాణహిత నదులు కలిసిన చోట అంతర్వాహినిగా సరస్వతీ నది ఉద్భవించిన ప్రాంతంలో సరస్వతి పుష్కరాలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమణీ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతీ పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హజరయ్యారు.

# సమాచార హక్కు చట్టం ప్రజా ఫిర్యాదులపై పౌరులకు పౌర సమాచారం సులభతరం చేయండిలి





మహబూబాబాద్ మే 15 టౌన్ రిపోర్టర్ ( నిజం చెప్తాం న్యూస్)పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ ప్రారంభమైంది ఈ శిక్షణ కార్యక్రమంలో డిపిఓ హరి ప్రసాద్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ సభల యొక్క సామర్ధ్యాన్ని పెంచుటకు, గ్రామ సభలో ప్రజల యొక్క భాగస్వామ్యాన్ని పెంపొందించి, ప్రత్యేకించి మహిళా గ్రామసభలు నిర్వహించడం మరియు గ్రామాలలో పారదర్శక పాలన అందించటానికి, అలాగే సమాచార హక్కు చట్టం ప్రజా ఫిర్యాదులు ప్రజలకు సులభంగా సమాచారం అందించే విధంగా తీసుకోవలసిన అంశాలపై మరియు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 యొక్క ప్రధాన అంశాల మీద, మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీ, పిల్లల స్నేహ పూర్వక పంచాయతీలుగా తీర్చిదిద్దడానికి గ్రామంలో చేపట్టవలసిన ఆక్టివిటీస్, అంశాలు, ప్రణాళికల పై ప్రధానంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు అలాగే గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అధికారాలు మరియు పంచాయతీ రాజ్ చట్టం ద్వారా సంక్రమించిన అధికారాలు ప్రజా ప్రతినిధులకు గ్రామ ప్రజలకు మరియు గ్రామంలో పనిచేస్తున్న గ్రామస్థాయి ఉద్యోగులకు ఒక సమాచార భాగస్వామిగా వ్యవహరించుటకు పంచాయతీ కార్యదర్శుల యొక్క పాత్ర ఏ రకంగా ఉండాలని విషయాలపై శిక్షణ ఇచ్చారు ఈ శిక్షణ కార్యక్రమం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ శిక్షణ కార్యక్రమానికి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాదులో శిక్షణ పొందిన మీర్జా మునవర్ బేగ్ మండల పంచాయతీ అధికారి డోర్నకల్ మరియు డి మురహరి రావు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (రిటైర్డ్) మధిర పంచాయతీ కార్యదర్శులు రెండు రోజుల ట్రైనింగ్ కార్యక్రమానికి శిక్షకులుగా వ్యవహరిస్తున్నారు.

# త్రివేణి సంగమ తీరంలో ప్రారంభమైన సరస్వతీ నది పుష్కరాలు





**-అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచిన కాళేశ్వర క్షేత్రం**
**-అంగరంగ వైభవంగా ప్రారంభమైన అంతర్వాహిని పుష్కరాలు**

కాళేశ్వరం – మహాదేవపూర్ (భూపాలపల్లి) మే 15 (నిజం చెపుతాం)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో, సరస్వతి పుష్కరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దక్షిణాది రాష్ట్రాల్లో ఏకైక క్షేత్రమైన త్రివేణి సంగమం కాళేశ్వరంలో, గురువారం ఉదయాన్నే త్రివేణి సంగమం తీరాన సరస్వతి నదికి పుష్కరుడుని ఆహ్వానించే కార్యక్రమం వైభవంగా జరిగింది. త్రివేణి సంగమ క్షేత్రం కాళేశ్వరం అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఈ సరస్వతీ పుష్కరాలను నిర్వహిస్తోంది. ప్రాణహిత గోదావరి నదులు ఒకే చోట కలిసే ప్రాంతంలో అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించే ప్రాంతంలో గురువారం రోజున ఉదయం 5:44 నిమిషములకు సరస్వతీ పుష్కరాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. విఘ్నాతిపతి విగ్నేశ్వరునికి తొలి పూజలు చేసిన తర్వాత సరస్వతి నది పుష్కర మహోత్సవ వేడుకలకు అంకురార్పణ జరిగింది.శ్రీ గురుమదానానంద సరస్వతి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి పుష్కర స్నానాలు ప్రారంభించారు. సరస్వతీ నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, ఆయన సతీమణి దేవదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ పాల్గొన్నారు. వీరితోపాటు హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ట్రేడింగ్ కార్పొరేషన్ చైర్మన్ సహిత ప్రకాశ్ రెడ్డి మరియు పలువురు ప్రముఖులు సరస్వతి పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పేదలకు కళ్ళజోళ్ళు దుస్తులు పంపిణీ..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు )మే 15:- కాకినాడ రామారావు పేటలో ఉన్న లయన్స్ క్లబ్ హాలులో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన 85 మంది పేదలకు కళ్ళజోళ్ళు, దుస్తులను ట్రస్ట్ కార్యదర్శి ఎన్ కళ్యాణి, ప్రసాద్ దంపతులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు బాదం బాలకృష్ణ మాట్లాడుతూ రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థుల ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. గురువారం సుమారు 85 మందికి కళ్ళజోళ్ళు, దుస్తులను పంపిణీ చేసామని బాదం చెప్పారు. ఇటువంటి సేవలకు దాతలు, ప్రజలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి డివిఆర్ జగన్నాథ రావు, సీమకుర్తి పాపారావు, చరణ్,




శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సువర్చలా సమేత ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

మచిలీపట్నం, మే 15, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.దమచిలీపట్నం పరాసుపేటలో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత ఆంజనేయ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 19 నుండి 24వ తేదీ వరకు నిర్వహించనున్నారు.అందులో భాగంగా 19న అంకురార్పణ,వాస్తుపూజ,వాస్తు హెూమం,20న విష్వక్సేన పూజ,బలిహారణ,నిత్యహెూమము,21న ఉదయం హనుమత్ యజ్ఞం,రాత్రి ఎదుర్కోలు ఉత్సవం,22న శ్రీ హనుమత్ జయంతి పురస్కరించుకొని ఉదయం విశేష అభిషేకాలు,రాత్రి స్వామివారి తీరు కళ్యాణ మహోత్సవం,ప్రత్యేక పూజలు జరగనున్నాయి.అలాగే 23న ఉదయం నవగ్రహ యజ్ఞం,రాత్రి శ్రీ స్వామివారి గ్రామోత్సవం,24న శ్రీ చక్ర స్నానం,మహా పూర్ణాహుతి,లక్ష తమలార్చన,ద్వాదశి ప్రదక్షిణాలు,పవళింపు సేవ తదితర కార్యక్రమాలు వున్నాయి.వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.

# తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

**- కూటమి నాయకులు**

మచిలీపట్నం,మే 15, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.
కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఈనెల 16వ తేదీన తీరంగా యాత్రను నిర్వహిస్తున్నట్లు కూటమి నాయకులు పేర్కొన్నారు.స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో కూటమి నాయకులు మాట్లాడుతూ తెహల్గాం ఉగ్రదాడి తరువాత భారత దేశం చేపట్టిన ఆపరేషన్ సింందూర్ విజయవంతం అయినందుకు గాను మచిలీపట్నంలో తి యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మన వీర జవాన్ల పోరాట ఫలితంగా పాకిస్థాన్ కాళ్ళ బేరానికి వచ్చిందని గుర్తు చేశారు.మన ఆడపడుచుల సిందూరాన్ని తుడిచిన ముష్కరులను వేటాడి మట్టు పెట్టిన మన వీర జవాన్ల పోరాట పటిమ ప్రపంచ దేశాలకు తెలిసి వచ్చిందని కొనియాడారు.శాంతి కాముకుల మైన భారతీయులపై విషం చిమ్మటానికే పాకిస్థాన్ ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.చివరకు అంతిమ విజయం భారత దేశానికే దక్కిందని అన్నారు.ఈ విజయం మన వీర జవాన్ల దని,వారిని గౌరవించుకోవటం కోసం తిరంగా యాత్రను స్థానిక కోనేరు సెంటర్ నుండి నిర్వహిస్తున్నట్లు



చెప్పారు.ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విజయమని,కావునా కుల, మతాలకు అతీతంగా కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ఇందులో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా,భారతీయ జనతా పార్టీ నాయకులు పంతం గజేంద్ర,ఘంటా సతీష్ కుమార్ నాయుడు,జనసేనా పార్టీ నాయకులు గెడ్డం రాజు,తదితరులు పాల్గొన్నారు.


# పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులకు సూచనలు



కాకినాడ, మే 15 (నిజం ప్రతినిధి):ఈ నెల 19 నుంచి 28 వరకు జరగనున్న పదో తరగతి సప్లమెంటరీ పబ్లిక్ పరీక్షలు జిల్లాలో సజావుగా జరిగేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువిన పదో తరగతి విద్యార్థులకు, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం పదోవ తరగతి, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై డీఆర్వో జె.వెంకటరావు.. రెవెన్యూ, పాఠశాల విద్య, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, జిల్లా పరిషత్, పోలీస్, ట్రెజరీ, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు, పరీక్ష పత్రాల స్టోరేజ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, 144 సెక్షన్ అమలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై ఈ సందర్భంగా ఆయన అధికారులతో చర్చించి, ఏర్పాట్లపై అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు ఈ నెల19 నుంచి 28వ తేదీ వరకు జరగనున్నాయన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 29 పరీక్ష కేంద్రాల్లో 5,956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాలు స్టోరేజ్ నిమిత్తం 18 పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ఈ నెల 19 నుంచి 24 వరకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించే పదోతరగతి (ఓపెన్ ఎస్ఎస్‌సీ), ఓపెన్ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జరగనున్నాయని డీఆర్వో తెలిపారు. ఈ పరీక్షలలు అన్ని జిల్లాలో సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమని చర్యలు చేపట్టాలన్నారు. రెగ్యులర్ పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలతో పాటు ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ఉదయం పూట నిర్వహించడం జరుగు తుందన్నారు. ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో 1151 మంది విద్యార్థులకు 04 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసేమన్నారు. స్టోరేజ్ కేంద్రాల నుంచి పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గర నుంచి జవాబు పత్రాలను తిరిగి పోస్ట్ ఆఫీస్ కు పంపేవరకు ప్రతి విషయంలోనూ వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్షా అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ సర్వీసులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యం, పంచాయితీ శాఖల అధికారులను ఆదేశించారు. 144 సెక్షన్ అమలు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పీ.రమేష్, డీటీసీ లక్ష్మి కిరణ్‌బీ పోస్టల్ పీఆర్ఐపీ కె.ప్రసాద్ రావు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి.రాజశేఖర్, డీసీఈబీ సెక్రటరీ ఎం.వెంకటరావు, ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి పి.సాయివెంకట రమణ, ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# కలెక్టర్ ఆదేశాలతో యు. కొత్తపల్లి - కాకినాడ జి జి హెచ్ మధ్య ఆర్టిసి బస్సు సర్వీసులో పునరుద్ధరణ



కాకినాడ, మే 15 (నిజం ప్రతినిధి):గతంలో యు. కొత్తపల్లి నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వరకూ నేమం, వాకలపూడి మీదుగా బీచ్ రోడ్డు లో నిర్వహించిన ఆర్టీసీ బస్సు సర్వీసు విద్యార్థులకు, మహిళలకు, ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేదని, 5 సంవత్సరాల నుండి ఈ సర్వీసును నిలిపి వేయడం వల్ల ప్రజారవాణా సౌకర్యం లేక తీవ్ర ఇక్కట్లకు లోనౌతున్నామని యు. కొత్తపల్లి వాసులు తమ సమస్యను పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కు విన్నవించి, నిలిపివేసిన బస్సు సర్వీసును పునరుద్దరించాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి వేంటనే స్పందించి యు.కొత్తపల్లి గ్రామస్తుల కోరిక మేరకుయు. కొత్తపల్లి నుండి కాకినాడ జనరల్ హాస్పిటల్ వరకు కాకినాడ డిపో ద్వారా బస్సు సర్వీసును తక్షణం పునరుద్దరించాలని కాకినాడ ఆర్టీసీ ప్రజా రవాణా అధికారికి ఆదేశాలు జారీ చేసారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు యు. కొత్తపల్లి –కాకినాడ జిజిహెచ్ ల మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసును పునర్ ప్రారంభించి ప్రజలకు అనువైన వేళల్లో రెండు ట్రిప్పులు నడుపుతున్నామని ఆర్టీసీ కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటలో తెలియజేసారు. ఈ బస్సు సర్వీస్ ప్రతిరోజు ఉదయం 06.30 కు కాకినాడలో బయలుదేరి 07.30 కు కొత్తపల్లి వెళ్లి అక్కడ నుండి ఉదయం 7.50 నిమిషాలకు బయలుదేరి ఉప్పాడ, సుబ్బం పేట, నేమాం ,వాకలపూడి లైట్ హౌస్, వలస పాకల, సర్పవరం జంక్షన్ మీదుగా 09.05 కు జిజిహెచ్ చేరుకుంటుందని ఆయన తెలిపారు. అలాగే ఈ బస్సు సాయంత్రం 4:40 గంటలకు జిజిహెచ్ వద్ద బయలుదేరి 05.55 కొత్తపల్లి వెళుతుందని, తిరిగి కొత్తపల్లిలో సాయంత్రం 06.10 కి బయలుదేరి రాత్రి 07.10 కు కాకినాడ వస్తుందని డిపిటిఓ శ్రీనివాసరావు తెలిపారు.

# పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ అశోక్ కుమార్ లి





జగిత్యాల, మే 15 (నిజం చెపుతాం). జిల్లా ఆర్మ్ రిజర్వ్ విభాగం లో హెడ్ కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన జాదవ్ గోకుల్ జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఏఆర్ఎస్సై పదోన్నతి స్టార్ చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు , రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

# విదేశీ సుందరీమణుల కాళ్ళను మన ఆడపడుచుల చేత కలిగించడం అవమానకరం,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 15 ( నిజం చెబుతాం )తెలంగాణ ఆడబిడ్డలతో విదేశీ అందగత్తెల కాళ్ళను కడిగించడం అవమానకరం,తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే, సాంప్రదాయాలను గౌరవించాలి తప్ప అవమానించడం సరికాదు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి, ప్రపంచ అర్ధగత్తెల పోటీల పేరుతో తెలంగాణ మహిళలతో విదేశీ మహిళల కాలు కడిగించడం కాంగ్రెస్ ప్రభుత్వ బానిసత్వానికి మహిళలపై ద్వేష భావానికి నిదర్శనం ఇది తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం మీద దాడి తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ విమానాన్ని అందాల పోటీకి వచ్చిన సుందరి మరల పాదాల దగ్గర పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి తీవ్రంగా ఖండించారు అందాల పోటీలో భాగంగా రామప్ప దేవాలయ సందర్శనకు వచ్చిన సుందరి మనుల కాళ్ళను తెలంగాణ ఆడపడుచుల చేత కడిగించి ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశారు, దళిత గిరిజన మహిళల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీరు మరింత అవమానకరం, ఈ దారుణ చర్యకు రాష్ట్ర ప్రభుత్వమే క్షమాపణ చెప్పి, ఈ కార్యక్రమం నిర్వాహకులపై సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు, తెలంగాణ గర్వించే సమ్మక్క సారక్క పుట్టిన ఏరియాలో ఈ సంఘటన జరగడం చాలా బాధాకరం, ప్రతి ఒక్కరి గౌరవం తప్పనిసరే అందాల పోటీలకు వచ్చిన విదేశీ సుందరిమనుల గౌరవం కూడా చాలా ముఖ్యమే, కానీ మన ఆడపడుచుల గౌరవం తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు కానీ మన సొంత ఆడపడుచుల గౌరవం తగ్గకుండా చూసుకునే బాధ్యత మన రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం గా ఉండాలి, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని మన సంస్కృతిని మహిళల గౌరవాన్ని కాపాడడం మన బాధ్యత అని అన్నారు

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని సెల్ టవర్ ఎక్కి నిరసన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 15 (నిజం చెపుతాం):-ఇందిరమ్మ ఇల్లు రాలేదని తీవ్ర మనస్థాపానికి గురై సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రూరల్ నియోజకవర్గంలోని మోపాల్ మండలంలోని మల్లారం గ్రామంలో జరిగింది. మల్లారం గ్రామానికి చెందిన ఎం. సాయిలు సెల్ టవర్ ఎక్కి నిరసన తెలియజేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని సాయిలును క్రిందకి దింపారు.

# నిజామాబాద్: ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 15 (నిజం చెపుతాం):నిజామాబాద్లో సమగ్ర శిక్షా సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. చైల్డ్ విత్ స్పెషల్ నీడ్ అంశంపై ఐదు రోజుల శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. బోధనా సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు.

# నిజామాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతోంది: అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 15 (నిజం చెపుతాం):నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసి రావడానికి సిద్ధంగా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు రెండు ఏండ్లు కావొస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఎమ్మెల్యే నిధులు కూడా మంజూరు చేయలేదన్నారు.టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అర్బన్ నియోజకవర్గంపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

# నిజామాబాద్: సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటా: ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 15 (నిజం చెపుతాం):నిజామాబాద్ గాండ్ల పట్టణ సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని అర్బన్ ధన్పాల్ సూర్య నారాయణ హామీ ఇచ్చారు. శనివారం ఆయన నుడా చైర్మన్ కేశ వేణుతో కలిసి సంఘం 2వ అంతస్థును ప్రారంభించి మాట్లాడుతూ రెండవ అంతస్తుకు సడిఎఫ్ కింద 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గాండ్ల సంఘం రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేవిదంగా ఐక్యమత్యంతో అంచలంచలుగా ఎదగడం అభినందనీయం అన్నారు.

# నిజామాబాద్: తడిసిన ధాన్యాన్ని కనుగోలు చేయాలి:ఏఐయూకేఎస్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 15 (నిజం చెపుతాం):-తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతన్నలను ఆదుకోవాలని ఏఐయూకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షానికి ఆర్మూర్, నందిపేట్, జక్రాన్పల్లి ప్రాంతాల్లో రోడ్లపై తడిసిన ధాన్యాన్ని జిల్లా ప్రతినిధి బృందం సభ్యులు పరిశీలించారు. గురువారం కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. గత 45 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.

# నిజామబాద్: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 15 (నిజం చెపుతాం):-రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో గురువారం నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. క్లబ్ ప్రతినిధులు 17 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చునని క్లబ్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు కె.చంద్రశేఖర్, గౌరీ శంకర్, సూర్యప్రకాష్, వీరబ్రహ్మం, రమేశ్, వినోద్, శ్రీనివాస్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# నిజామాబాద్: డ్రంక్ అండ్ డ్రైవ్లో ఐదుగురికి జైలు శిక్ష: ట్రాఫిక్ సీఐ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 15 (నిజం చెపుతాం):నిజామాబాద్లో డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడ్డ ఐదుగురికి జైలు శిక్ష, మరో 27 మందికి జరిమానా విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చినట్లు ట్రాఫిక్ సీఐ ప్రసాద్ తెలిపారు. ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్లో 32 పై కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశాల మేరకు వారికి కౌన్సెలింగ్ నిర్వహించి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా ఐదుగురికి జైలు శిక్ష విధించినట్లు వెల్లడించారు.

# సోమాజిగూడ ప్రెస్క్లబ్లో తెలంగాణ సినిమా పై చర్చ వేదిక,

**-తెలంగాణ సినిమాపై ఆంధ్ర ఆధిపత్యాన్ని సహించం**

**-తెలంగాణ సినిమా వేదిక హెచ్చరిక,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 15( నిజం చెబుతాం)తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు అవుతున్న తెలంగాణ సినిమా రంగంపై ఆంధ్ర ఆధిపత్యం కొనసాగుతుంది, పేరుకే తెలంగాణ ఫిలిం ఛాంబర్, చిన్న సినిమాలకి థియేటర్లు దొరకటం లేదు, కొద్దిమంది ఆంధ్ర సినీ పెద్దల చేతిలో సినిమా థియేటర్లు ఉన్నాయి, థియేటర్ల మాఫియా విధానాన్ని ప్రభుత్వం అరికట్టాలని వక్తలు డిమాండ్ చేశారు, 100 ఎకరాల తెలంగాణ ఫిలిం సిటీని అభివృద్ధి చేయాలని, గద్దర్ ఫిలిం అవార్డ్స్ తెలంగాణ సినిమాలకే ఇవ్వాలని చర్చ వేదికలో తెలంగాణ సినిమా ప్రొడ్యూసర్లు ,డైరెక్టర్లు మాట్లాడారు, తెలంగాణ సినిమా వేదిక గౌరవ సలహాదారు, ప్రఫుల్ రాంరెడ్డి, వేదిక రాష్ట్ర కన్వీనర్ లారా, కో, కన్వీనర్ మోహన్ బైరాగి, జైహింద్ గౌడ్, సయ్యద్ రఫీ, మురళీధర్ దేశ్ పాండే, సురేష్ రెడ్డి, నరసింహారెడ్డి డైరెక్టర్ శ్రీనివాస్, రవి, ప్రసాద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకి ఏర్పాట్లు చేయాలి...

కాకినాడజిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు), మే 15: –మే నెల 19 నుంచి 28 వరకు జరగనున్న పదో తరగతి సప్లమెంటరీ పబ్లిక్ పరీక్షలు జిల్లాలో సజావుగా జరిగేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పదో తరగతి విద్యార్థులకు, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం 10వ తరగతి, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై డీఆర్వో జె వెంకటరావు రెవెన్యూ, పాఠశాల విద్య, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, జిల్లా పరిషత్, పోలీస్, ట్రెజరీ, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీ, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు, పరీక్ష పత్రాల స్టోరేజ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, 144 సెక్షన్ అమలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై ఈ సందర్భంగా ఆయన అధికారులతో చర్చించి, ఏర్పాట్లపై అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు ఈ నెల19 నుంచి 28వ తేదీ వరకు జరగనున్నాయన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 29 పరీక్ష కేంద్రాల్లో 5,956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాలు స్టోరేజ్ నిమిత్తం 18 పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ఈ నెల 19 నుంచి 24 వరకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించే పదోతరగతి (ఓపెన్ ఎస్ఎస్‌సీ), ఓపెన్ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జరగనున్నాయని డీఆర్వో తెలిపారు. ఈ పరీక్షలలు అన్ని జిల్లాలో సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమని చర్యలు చేపట్టాలన్నారు. రెగ్యులర్ పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలతో పాటు ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ఉదయం పూట జరుగు తుందన్నారు. ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో 1151 మంది



విద్యార్థులకు 04 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసేమన్నారు. స్టోరేజ్ కేంద్రాల నుంచి పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గర నుంచి జవాబు పత్రాలను తిరిగి పోస్ట్ ఆఫీస్ కు పంపేవరకు ప్రతి విషయంలోనూ వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్షా అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ సర్వీసులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యం, పంచాయితీ శాఖల అధికారులను ఆదేశించారు. 144 సెక్షన్ అమలు, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పీ రమేష్, డీటీసీ లక్ష్మి కిరణ్‌బీ పోస్టల్ పీఆర్ఐపీ కె ప్రసాద్ రావు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి రాజశేఖర్, డీసీఈబీ సెక్రటరీ ఎం వెంకటరావు, ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి పి సాయి వెంకటరమణ, ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

# పర్వీన్ కుటుంబానికి అండగా ఉంటా : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- పిడుగుపాటు మృతులకు ప్రభుత్వం అందించే రూ.4లక్షలతో పాటు, ఈ-శ్రమ్ పోర్టల్ లో మృతురాలి వివరాలు నమోదైనందున కేంద్రం నుంచి రావాల్సిన రూ.2లక్షల సాయం వెంటనే పర్వీన్ కుటుంబానికి అందేలా చూడాలని అధికారులకు సూచించిన ప్రత్తిపాటి.**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే:15పొలంలో కూలీపనికి వెళ్లి పిడుగుపాటుకు గురై మరణించిన షేక్ పర్వీన్ కుటుంబానికి అండగా ఉంటానని, చిన్న వయసులో తల్లిని కోల్పోయిన పిల్లల్ని చూస్తే చాలా బాధ కలిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు మండలం కారుచోల గ్రామానికి చెందిన షేక్ పర్వీన్ బుధవారం పొలంలో కూలీపనికి వెళ్లి పిడుగుపడి మృతిచెందగా, గురువారం ఆమె మృతదేహానికి ప్రత్తిపాటి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడిన ప్రత్తిపాటి, ఆమె భర్త, పిల్లల్ని ఓదార్చి, ధైర్యం చెప్పారు. పిల్లల చదువులు కొనసాగించాలని, తల్లిలేని లోటు తెలియకుండా వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ప్రత్తిపాటి పర్వీన్ భర్తకు సూచించారు. కాయకష్టంతో బతికే పర్వీన్ కుటుంబం, ఆమె మరణంతో దిక్కుతోచని స్థితిలో పడిందని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తంచేశారు. పిడుగుపడి మరణించిన వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన రూ.4లక్షల ఆర్థికసాయంతో పాటు, పర్వీన్ ఈ–శ్రమ్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసుకున్నందున, సంబంధిత అధికారులతో మాట్లాడి కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.2లక్షలు కూడా త్వరగా మంజూరయ్యేలా చూడాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. మృతురాలి కుటుంబానికి తక్షణ సాయంగా మట్టిఖర్చులకోసం రూ.50వేలు అందించాలని ప్రత్తిపాటి జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి తోట రాజారమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, గట్టినేని రమేష్, ముల్లా కరిముల్లా, వెంకట కోటయ్య, గోద, మునఫ్, సద్దాం, గౌస్, కరీముల్లా, మస్తాన్ రావు గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# చిలకలూరిపేట నియోజకవర్గం లో విద్యుత్ అధికారులు దాడులు

**-విజలెన్స్ దాడులలో**

**అనాదికారక150సర్వీస్గుర్తింపు.6,00,000/**

**-జారిమానా**

**- 44బ్యాచ్ లుగా 19గ్రామాల్లో దాడులు చేసిన విజిలెన్స్**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే:15 చిలకలూరిపేట రూరల్ సెక్షన్ పరిధిలోని 19 గ్రామములలో సి ఆర్ డి ఎ సర్కిల్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ పి. సుబ్రహ్మణ్యం నేతృత్వంలో గుంటూరు టౌన్ 2 ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వై. ఏడుకొండలు,డీ పి ఈ %ఁ% విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి హెచ్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో చిలకలూరిపేట రూరల్ పరిధిలోని 19 గ్రామములలో 44బ్యాచ్ లుగా విద్యుత్ దాడులు నిర్వహించి అనధికారికంగా అధిక లోడు విద్యుత్ వినియోగము చేసుకుంటున్న 150సర్వీసులకు రు. 6,00,000/–, అనదికారికంగా విద్యుత్ వినియోగిస్తున్న 4 సర్వీస్ లకు రు. 1,20,000/–మరియు విద్యుత్ కనెక్షన్ బిల్లింగ్ లలో తేడా గమనించిన 1 సర్వీస్ కు రు. 30,0000/–అపరాధ రుసుము కింద జరిమానా విధించటం జరిగింది.విద్యుత్ చౌర్యం అనేది సామాజిక నేరం కింద పరిగణింప బడుతుంది దానికి జైలు శిక్ష కూడా ఉంటుంది రాబోవు రోజులలో ఉన్నత అధికారుల ఆదేశాలతో అనధికార విద్యుత్ వినియోగం చేసినట్లయితే కేసు లు కూడా బుక్ చేస్తామని తరుచుగా దాడులు నిర్వహిస్తామని వారు చెప్పినారు. ఈ దాడులలో డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్స్ %ూ%.గురునాధ రావు %చీ%. మల్లికార్జునప్రసాద్, కె. రవి కుమార్ మరియు 11 మంది అసిస్టెంట్ ఇంజనీర్స్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నట్లు, చిలకలూరిపేట డిప్యూటి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. అశోక్ కుమార్, చిలకలూరిపేట రూరల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే. సురేష్ చెప్పినారు.

# తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా ఎన్నికైన పలు వార్డు అధ్యక్ష, కార్యదర్శులు





**- అభినందనలు తెలిపిన మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 15చిలకలూరిపేట నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ సమస్థాగత ఎన్నికలలో భాగంగా పట్టణంలోని 9, 30, 36 వార్డులలో నూతన కార్యవర్గాలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రత్తిపాటి క్యాంప్ కార్యాలయంలో వారిని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు అభినందనలు తెలియజేశారు. పార్టీ కోసం విశేష కృషి చేసిన వారిని పార్టీ లో సముచిత స్థానం కల్పించే విధంగా పార్టీ ఉంటుంది అని తెలిపారు. కూటమి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రజల్లో తెలుసుకొని పోయి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొనిరావాలి ప్రత్తిపాటి అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన 9వ వార్డుకు అధ్యక్షులుగా గోపిదేశి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మామిళ్ళ దాసు, 30 వ వార్డు అధ్యక్షులుగా ఖాజా పాచ, ప్రధాన కార్యదర్శిగా షబ్బీర్ అలీ, 36వ వార్డు అధ్యక్షులు గా ఈదర వెంకటరావు, ప్రధాన కార్యదర్శి గా బండారు కాశియ్య ను ప్రత్తిపాటి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, పట్టణ, వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తారస్థాయికి చేరిన అవినీతి..!

**-ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో బదిలీ వేటు..!**

**-హర్షం వ్యక్తం చేస్తున్న పుర ప్రజలు**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే:15చిలకలూరిపేట:ప్రభుత్వ శాఖల్లోని కొందరు ఉన్నతస్థాయి నుంచి దిగువస్థాయి వరకు అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. సామాన్యులు ప్రభుత్వ కార్యాలయాలకు ఏ పనుల కోసం వెళ్లినా కాసులే పరమావధిగా మారిన అధికారులు అవినీతి ఉచ్చులో చిక్కుకుంటున్నారు. అయితే కొందరు అధికారులు, ఉద్యోగులు ఏసీబీ దాడుల్లో పట్టుబడుతుండగా మరికొందరు శాఖాపరమైన చర్యలు ఎదుర్కొంటున్నారు. తాజాగా చిలకలూరిపేట మున్సిపాలిటీ లో జరిగిన సంఘటన అందుకు ఉదాహరణగా నిలుస్తోంది. చిలకలూరిపేట పురపాలకసంఘం టౌన్‌ప్లానింగ్‌లో పని చేస్తున్న అధికారిణి (టీపీఎస్)అవినీతి తారస్థాయికి చేరింది. విధుల్లో చేరినప్పటి నుంచి చేతివాటం అలవాటుగా మార్చుకున్న ఆమె పై ప్రమోషన్ ఇస్తూ చిలకలూరిపేటలోనే కొనసాగిస్తూ ఆర్డర్స్ ప్రభుత్వం జారీ, వెంటనే అది క్యాన్సిల్ చేస్తూ మళ్లీ రేపల్లె బదిలీ వేటు పడింది. వివరాల్లోకి వెళితే%ౌ%2014 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చిలకలూరిపేట బిల్డింగ్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న క్రమంలో చిలకలూరిపేటలోనే టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా ప్రమోషన్ పొందింది పని చేసిన ఆమె తిరిగి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇక్కడ టీపీఎస్ గా విధుల్లో చేరారు. గతంలో ఇక్కడ పని చేసిన అనుభవం, స్థానికంగా పరిచయాలు ఉన్న ఆమెకు అవినీతి లావా దేవీల వ్యవహారాలన్నీ సుపరిచితమే. పట్టణం గురించి బాగా తెలిసిన అధికారిని పట్టణాభివృద్ధికి దోహదపడుతారని ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ భావించారు. కానీ ఆమె మాత్రం పట్టణాభి వృద్ధి పై కాకుండా అందిన కాడికి దండుకోవాదంపైనే దృష్టి సరించారని విమర్శలు వ్యాపించాయి. భవనాల అనుమతుల దగ్గరనుంచి అనధికార లేఔట్ల వరకు ప్రణాళిక విభాగంకు సంబంధించిన ప్రతి పని ఫైల్ కదలాలంటే పైసలు ముట్టజెప్పాల్సిందే. లేకుంటే ఫైల్ ముందుకు కదలదు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవొద్దని.. కార్యాలయాలకు వచ్చే ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని ప్రజాప్రతినిధులు చెప్పిన మాటలను కూడా ఆమె పెడచేవిన పెట్టారు. ఎట్టకేలకు ఈమె వ్యవహారం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో ఆమెపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఆమెను ఇక్కడ నుంచి బదిలీ చేయడంతో పట్టణ ప్రణాళిక విభాగంలో అవినీతికి అడ్డుకట్ట పడినట్టయ్యింది. దీంతో పలువురు పుర ప్రముఖులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆరోగ్య ధాత సుఖీభవ. ప్రత్తిపాటి విజయిభవ.

**-మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి. డాక్టర్ ముద్దన రమేష్ బాబు**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 15 చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 29వ తేదీన శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించే ఉచిత మెగా నేత్ర వైద్య సేవలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు, ఐ యం.ఏ. చిలకలూరిపేట అధ్యక్షులు డా. ముద్దన రమేష్ బాబు కోరారు. కార్పొరేట్ వైద్యాన్ని చిలకలూరిపేటకు తీసుకువస్తున్న పుల్లారావు సేవలు వెలకట్టలేనివన్నారు. కేవలం శుక్లాలు మాత్రమే కాకుండా కంటికి సంబంధించిన అన్నిరకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్థారన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కన్వీనర్ కంచర్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ షణ్మోహన్**




కాకినాడ, మే 15 (నిజం ప్రతినిధి):జిల్లాలో చేపట్టిన వివిధ జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్.హెచ్.ఎ.ఐ) , రెవెన్యూ, సర్వే, ఏపీఈపీడీసీఎల్, పోలవరం ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి 216 కాకినాడ – కత్తిపూడి, కాకినాడ పోర్టు – అచ్చంపేట, అచ్చంపేట – సామర్లకోట, వాకలపూడి – అన్నవరం వరకు నిర్మించనున్న జాతీయ రహదారులు, నిర్మాణ దశలో ఉన్న రహదారల పనుల పురోగతి, ఇతర భూసేకరణ, టెండర్లు ప్రక్రియలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వివిధ జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టినందున రెవెన్యూ, ఎన్.హెచ్.ఎ.ఐ ఇంజనీరింగ్ అధికారులు, సర్వే, విద్యుత్తు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులను సకాలంలో పూర్తి చేసి టెండర్ల ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో ఎన్.హెచ్.ఎ.ఐ పీడీ డీ.సురేంద్ర, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద, వివిధ మండలాల తహసీల్దార్లు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆర్థిక ఇబ్బందులతో ఉప్పల్ మెట్రో స్టేషన్ కింద గడ్డి మందు త్రాగి వ్యక్తి మృతి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 15 ( నిజం చెబుతాం )సోమవారము మధ్యాహ్నము తేదీ 12.5.2025 సుమారు రెండున్నర గంటల సమయంలో బండి కృష్ణ తండ్రి బండి శ్రీను వయసు 20 సంవత్సరాలు కులం గౌడ్స్, వృత్తి కారు డ్రైవర్ నివాసం బంజారాహిల్స్ హైదరాబాద్ సొంత గ్రామం చిన్న పెండ్యాల విలేజ్ స్టేషన్ ఘన్పూర్ మండలం జనగామ జిల్లా అనే వ్యక్తి ఉప్పల్ మెట్రో స్టేషన్ కింద ఎల్బీనగర్ బస్ స్టాప్ వద్ద గడ్డి మందు తాగి స్పృహ తప్పి పడిపోవడంతో అట్టి వ్యక్తిని 108 సిబ్బంది గాంధీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించినారు ఆ రోజు నుండి ఆ వ్యక్తి మాట్లాడలేని స్థితిలో ఉంటూ చికిత్స తీసుకుంటూ గురువారము తెల్లవారుజామున 3 గంటలకు మృతి చెందినాడు, ఇట్టి విషయంలో మృతుడి తమ్ముడు బండి సాయి, అతడి అన్న బండి కృష్ణ ఆర్థిక ఇబ్బందులు కారణంగా పురుగుల మందు తాగి చనిపోయినాడు అని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసు వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నిజం సాగర్ ప్రాజెక్టులో తల్లి కొడుకు ఆత్మహత్య చేసుకున్న ఘటన




కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం న్యూస్) మే 15నిజాంసాగర్ మండలంలో దారుణం సంఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాలోకి వెళితే..భర్త చనిపోయిన 20 రోజులకే తల్లి కొడుకు నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర సంచలనంగా మారింది. ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం మునిగే పల్లి గ్రామానికి చెందిన దార ప్రమీల (30) కుమారుడు దార అక్షయ్ (8) అనే తల్లి కొడుకులు నిజాంపేట్ మండల కేంద్రంలోని బ్యాంకుకు వెళ్లి వస్తామని ఇంట్లో చెప్పి నిజాంసాగర్ ప్రాజెక్టుకు వచ్చి ప్రాజెక్టు 20 గేట్ల వద్ద నీటిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. గురువారం ఉదయం ప్రమీల, అక్షయ్ ల మృత దేహాలు నిజాంసాగర్ ప్రాజెక్టులో చేపలు పట్టే వారికి కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ శివకుమార్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను ఒడ్డుకు తీయించి నిజాంపేట్ మండలం మునిగే పల్లి గ్రామానికి చెందిన దార ప్రమీల, అక్షయ్ లుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.దార ప్రమీల భర్త దార సాయిలు గత 20 రోజుల క్రితం అప్పుల బాధతో పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడని, దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ప్రమీల జీవితంపై విరక్తితో ఆత్మ హత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. ప్రమీలకు 12 సంవత్సరాల కూతురు నిహారిక, 8 సంవత్సరాల కుమారుడు అక్షయ్ లు ఉండగా తన కుమారుడు అక్షయ్ తో కలిసి ప్రాజెక్టుకు వచ్చి ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శివకుమార్ పేర్కొనారు.

# ముళ్ల సంతోషమ్మ ధన్యజీవి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు వ్యాఖ్య



మే 15 పాలక వీడు నిజం చెపుతాం న్యూస్ పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్య మాతృమూర్తి ముళ్ళ సంతోషమ్మ ధన్యజీవి అని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నాడు ఆయన పాలకవీడు మండలంలోని గుండెబోయిన గూడెం గ్రామంలో జరిగిన ముళ్ళ సంతోషమ్మ సంతాప సభలో ప్రసంగిస్తూ. ముళ్ళ సంతోషమ్మ మరణం గుండెబోయిన గూడెం గ్రామానికే కాక కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని తన కుమారులను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. స్వాతంత్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు జీవిత భద్రత లేదని, ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలు తెచ్చే విఫల ప్రయత్నం చేసిందని ఆయన ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు లేక యువశక్తి నిర్వీరైపోతుందని విద్యార్థులకు సరైన చదువుకునే అవకాశాలు లేవని చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కొరకు ఎల్లప్పుడూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అండగా ఉండాలనిఅదే సంతోషమ్మ కిచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దూళిపాళ ధనుంజయ నాయుడు పాలక వీడు నేరేడుచర్ల మట్టంపల్లి మండలాల సిపిఐ కార్యదర్శులు ముళ్ళ జానయ్య కత్తి శ్రీనివాసరెడ్డి అమరారపు పున్నయ్య నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ %ూ% లక్ష్మి, నర్సమ్మ, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ ఉన్నారు

# పేద ప్రజలు కు పులిహార మజ్జిగ అన్నం పంపిణీ కార్యక్రమం.

## -వాసవి వనిత క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో.




నేరేడుచర్ల మే 15(నిజం చెపుతాం న్యూస్):జై వాసవి జై జై వాసవి వాసవి క్లబ్ వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం దగ్గర కూల్ వాటర్ మజ్జిగ పులిహొార పెరుగన్నం పంపిణీ చేసినారు దాతల సహాయ సహకారంతో.దాతలు కీర్తిశేషులు తాళ్లూరి రాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం,భర్త తాళ్లూరి వెంకటేశ్వర్లు కుమారుడు తాళ్లూరి లక్ష్మీనారాయణ ధర్మపత్ని శ్రీదేవి, కుమారులు మోహన్ చందన్, మని చందన్ పంపిణీ చేసినారు పోలిశెట్టి ఈశ్వరయ్య ధర్మపత్ని నిర్మల పుట్టినరోజు సందర్భంగా వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణే జ్యోతి %ఌ/శీ% గరిణేవాసు పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రం దగ్గర పంపిణీ చేయనేది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మిరియాల ప్రసాద్ డిస్టిక్ 104ఏ ఆరోగ్య శిబిరాల చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు వాసవి క్లబ్ అధ్యక్షులు ఐతా కృష్ణసుమంత్ సెక్రటరీ వాసు, ట్రెజరర్ చెరుకు రాము వనితా క్లబ్ అధ్యక్షురాలు గరిణే జ్యోతి,సెక్రటరీ చెరుకు కవిత, జూలూరు అశోక్,తాలూరి శ్రీనివాస్, కట్టమూరు మధు, ఊటుకూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు, గుంటూరు శ్రీనివాస్ గుండ సత్యనారాయణ అనిల్ సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తీవ్రతను నివారించడంలో ఓ .ఆర్.స్సహాయపడుతుంది

## -మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్



హుజూర్ నగర్ మే 15 నిజం చెపుతాం న్యూస్ పరిసరాలలో వేడి ఎక్కువగా ఉన్న కారణంగా సరియైన మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోకుండా ఎండలో అధిక పనుల వలన కలిగే అధిక వేడిని శరీరం తట్టుకోలేనప్పుడు వడదెబ్బ సంభవిస్తుందనీ మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ అన్నారు.ఈరోజు హుజూర్ నగర్ లోని రైస్ మిల్ కూలీలకు వడదెబ్బ గూర్చి అవగాహన కార్యక్రమాన్నినిర్వహించియనమట్లాడుతూవేడికిసంబంధించినస మస్యల్లోవడదెబ్బచాలాతీవ్రమైనదన్నారు.వడదెబ్బను నివారించడానికి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని. అధిక వేడి వాతావరణానికి దూరంగా ఉండాలనీ,వడదెబ్బకు గురైనపుడు శరీరాన్ని వేగంగా చల్లబరిచే ప్రయత్నం చేయాలనీ, ఫ్యాను గాలి ధారాళంగా తగలనీయాలనీ ఓ ఆర్ ఎస్ పాకెట్ను లీటర్ నీళ్లలో కలిపి త్రాగాలన్నారు. ఎండలో ఎక్కువగా తిరగరాదనీ అవరసమై వెళ్ళవలిస్తే నెత్తికి గొడుగు లేదా టోపీ రక్షణగా వాడాలన్నారు.వేసవికాలంలో వదులైన నూలు దుస్తులు ధరించాలని అధిక శరీర ఉష్ణోగ్రత, తలనొప్పి, వికారం, వాంతులను వడ దెబ్బ లక్షణాలు గా గుర్తించి వెంటనే వైద్యున్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓపద్మ, హెల్త్ అసిస్టెంట్స్ ఇందిరాల రామకృష్ణ, లలిత ఆశా కార్యకర్తలు సుశీల, జ్యోతి, హేమలత పాల్గొన్నారు.

# డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం




హుజూర్ నగర్ మే 15 నిజం చెపుతాం న్యూస్ డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన షైక్ అనీఫ్ఫి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కనక లక్ష్మి కి కాలు ఆపరేషన్ కొరకు ఏబి పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారి బంధువులు డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్'గా నన్ను సంప్రదించగా వెంటనే స్పందించి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఉత్తమ్ సార్ సోషల్ మీడియా షైక్ అనీఫ్'కి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే స్పందించి నేనున్నానంటూ వచ్చి కోదాడ బ్లడ్ బ్యాంక్ వెళ్లి ఏబి పాజిటివ్ బ్లడ్ ఇవ్వడం జరిగిందిడి ఎస్ ఆర్ట్రస్ట్ తరఫున, పేషేంట్ కుటుంబం తరుపున షైక్ అనీఫ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు రక్తదానం చేయడమంటే మరొకరికి జీవితాన్నివ్వడమే అందరం రక్తదానం చేద్దాంప్రాణదాతలుగా మారుదాంరక్తదానం చేయండి ప్రాణదాతలుకండి ఈ కార్యక్రమంలో దగ్గుపాటి బాబురావు పాల్గొన్నారు

# జానల్ దిన్న రైతు వేదక దొంగలు అడ్డా.

## -సామాగ్రిని దొంగలించిన వారిపై చర్యలు తీసుకోవాలని.

## - వ్యవసాయఅధికారిది జావీద్ ఫిర్యాదు.



నేరేడుచర్ల, మే 15 నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలంలోని జానల్ దిన్న రైతు వేధికలోని సామాగ్రిని దొంగలించిన వారిని పట్టుకోని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వ్యవసాయాధికారి జావిద్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం రైతు వేదికను సందర్శించినప్పుడు దానిలో పెద్ద టేబుల్, అల్మార్ ఉందని నేడు అవి కూడా కనిపించడం లేదన్నారు. గతంలో కూడా రైతు వేధిక తులుపులు పగులగొట్టి దానిలోని ఫ్యాన్లు, మోటర్, ట్యూబైట్స్, చైర్స్, కరెంటు మీటర్ వైర్, ఫైల్స్ గుర్తు తెలియన వ్యక్తులు దొంగలించకపోయారని, స్విచ్బోర్డులు కూడా ధ్వసం చేశారని తెలిపారు. గతంలో అనేక సార్లు రిపేర్ చేయించినప్పటికీ ఫలితం లేదని, ఈ మేరకు ఉన్నతాధికారులకు సమాచారం అందించామని వారి సూచనల మేరకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలి




హుజూర్ నగర్ మే 15 నిజం చెపుతాం న్యూస్ టిడిపి పరిశీలకుడు శ్రీమన్నారాయణ బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు అమరవరపు శ్రీమన్నారాయణ అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం పట్టణంలోని వర్తక సంఘం భవనంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని , కొద్ది రోజుల క్రితం జరిగిన సభ్యత్వ నమోదు ఇందుకు నిదర్శనం అని అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో ఐదు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవం అయ్యాయన్నారు అన్నారు. మరో రెండు మండలాలలో పోటీ నెలకొనగా పార్టీ అధిష్టానానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. నేరేడుచర్ల పట్టణం రూరల్ మండల కమిటీలను కూడా త్వరలోనే నియమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పార్లమెంట్ అడ హాక్ కమిటీ సభ్యులు బెల్లంకొండ రామజోగి గౌడ్ టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు రామయ్య గౌడ్ పార్లమెంటు కార్యదర్శి పంట చిన్నకోటిరెడ్డి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్కే మస్తాన్ నాయకులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్ కీసరి నాగయ్య , ముదిరాజ్ కస్తాల కనక రత్నం, బానోతు నాగేశ్వరావు నాయక్, మేకల రామారావు యాదవ్ ,బాలాజీ నాయక్ కొండలు, వీరభద్రరావు పోల గాని సురేష్ గౌడ్ ,తురక గోపి గుండు వెంకటేశ్వర్లు గౌడ్ ,బాలయ్య ,అమరయ్య , ధారగాని కాశయ్య గౌడ్ వల్లపు దాసు కోటయ్య గౌడ్, ఆవులపాటి శ్రీను, బత్తిని జానకి రాములు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కస్తాల మహేష్ అయిల వెంకన్న గౌడ్ దొంతగాని సోమయ్య ,మేకల వెంకటేశ్వర్లు, దొంతగాని వెంకటేశ్వర్లు కొమ్మ గాని వెంకట్రావమ్మ కస్తూరి సంతోషమ్మ ,అనూష బానోతు సత్యవతి ,తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బ తీవ్రతను నివారించడంలో ఓ ఆర్ యస్వాయపడుతుంది



-మండల వైద్య అధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ హుజూర్నగర్ మే 15 నిజం చెపు తాం న్యూస్ ఈరోజుహుజూర్నగర్ లోని రైస్ మిల్ కూలీలకు వడదెబ్బ అవగాహన సదస్సు గురించి మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ రైస్ మిల్లులో వేడి ఎక్కువగా ఉండటం వల్ల వేడికి మన శరీరం తట్టుకోలేకపోయినప్పుడు వడదెబ్బ సంభవిస్తుందని అన్నారు హుజూర్నగర్ పరిసర ప్రాంతాలలో వేడి ఎక్కువగా ఉన్న కారణంగా సరైన మోతాదులో ద్రవపదార్థములు తీసుకోకుండా ఎండలో ఎక్కువగా పని చేయడం వలన వడదెబ్బ సంభవిస్తుంది అటువంటప్పుడు ఒక లీటర్ నీటిలో ఓఆర్ఎస్ కలుపుకొని త్రాగవలెను ఎండలకు బయటికి వెళ్లేటప్పుడు గొడుగు టోపీ ఒక టవల్ గాని రక్షణగా తీసుకుని వెళ్ళవలెను అధిక శరీరం ఉష్ణోగ్రత తలనొప్పి వికారం వాంతులు వడదెబ్బ లక్షణాలుగా గుర్తించి వెంటనే అందుబాటులో ఉన్న వైద్యున్ని సంప్రదించవలెను ఈ కార్యక్రమాల్లో పద్మ హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ లలిత ఆశా కార్యకర్తలు సుశీల జ్యోతి హేమలత పాల్గొన్నారు హుజూర్నగర్ రూరల్

# మట్టి నమూనా సేకరణ విధానంపై రైతులకు అవగాహన

## -కే.వి.కే-గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్



గరిడేపల్లి మే 15 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలంలోని రేగులగడ్డ తండాలో గురువారం రోజు భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ, ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి అయిన ప్రతి రైతు తమ భూమి యొక్క మట్టి నమూనాను సేకరించి భూసార పరీక్ష చేయించుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని తెలిపారు. ఎండాకాలం తొలకారి వర్షాలకి లోతన వేసవి దుక్కులు చేసుకొని పశువుల ఎరువులు. పచ్చిరొట్ట ఎరువులు వేసుకున్నట్లయితే భూసారం పెరుగుతుందని తెలిపారు. తర్వాత రైతులకు మట్టి నమూనా సేకరించే విధానాలను వివారించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే సిబ్బంది బచ్చు వెంకటేశ్వర్లు, రైతులు బి. శ్రీనివాస్, డి. నారాయణ, ఎస్. లింగయ్య, బిక్షం మరియు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను

## -టిడిపి మండల అధ్యక్షుడు కీసర నాగయ్య



గరిడేపల్లి మే 15 (నిజం చెపుతాం)మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికై పునరువైభవానికి కృషి చేస్తానని టిడిపి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య అన్నారు. గురువారం రోజు తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ పరిశీలకులు అమరారపు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల కమిటీ టిడిపి అధ్యక్షుడిగా కీసరి నాగయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గా పోలగాని సురేష్ గౌడ్ లను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో కీసరి నాగయ్య మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. త్వరలో జరగనున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో పోటీకి సమాయత్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో అన్ని స్థానాల్లో బలమైన కేడర్ ఉందని, తెలంగాణలో అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జరిగిందని. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని. ఈనాటికి గ్రామాల్లో సిసి రోడ్లు, వ్యవసాయ రోడ్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణం, పాఠశాల భవనాలు, ప్రభుత్వ ఆసుపత్రి భవనాలు, బస్టాండ్, సబ్ స్టేషన్, వంటి మౌలిక సదుపాయాలు కేవలం తెలుగుదేశం హయాంలో జరిగినవేనని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి మండలంలోని తెలుగుదేశం కార్యకర్తలకు, నందమూరి, నారా, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కల్మలచెరువులో జయశంకర్ బడిబాట



గరిడేపల్లి మే 15 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలంలోని కల్మల్ చెర్వుగ్రామంలో జరిగిన ప్రొఫెసర్జయశంకర్ బడిబాట కార్యక్రమం లో మండల విద్యాధికారిపానుగోతు ఛత్రునాయక్ పాల్గొన్నారు. గురువారం రోజు జరిగిన ఈ కార్యక్రమంలో బడి ఈడు పిల్లలందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు (ఉచిత పాఠ్యపుస్తకములు, నోట్ పుస్తకములు, వర్క్ బుక్కులు, మధ్యాహ్న భోజనము, వారానికి మూడు గుడ్లు, ఉచిత ఏకరూప దుస్తులు, రాగి జావా, ట్రాన్స్పోర్ట్ అలయన్స్ మొదలగు) కల్పిస్తుందని అంతేకాకుండా ప్రభుత్వ శిక్షణ పొందిన క్వాలిఫైడ్ టీచర్లు పాఠశాలలో అందుబాటులో ఉన్నారని ప్రజలకు తెలియజేశారు. కల్మల్హచెరువు గ్రామంలో ని ప్రాథమికహామరియు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ఉపాధ్యాయులు కూడా ఉన్నారని క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో లభిస్తున్నందువలన గ్రామస్తులంతా కూడా బడి ఈడు పిల్లలందరినీ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఉపాధ్యాయులతోపాటు ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు మరియుహొఉపాధ్యాయులు రవి, శ్రీను, నాగయ్య, పి డి సైదిరెడ్డి, పుష్పలత, విజయలక్ష్మి , రేణుక, సి ఆర్ పి అశోక్ కుమార్, గ్రామస్తులు గిరి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# విదేశీ సుందరి మనలా కాళ్లను మన ఆడపడుచుల చేత కడిగించటం అవమానకరం

హుజూర్నగర్ . రూరల్,. మే 15 నిజం చెపుతాం తెలంగాణ ఆడబిడ్డలతో విదేశీ అందగత్తెన కాళ్ళను కడిగించటం అవమానకరం తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరాన్ని దెబ్బతీయటమే. సాంప్రదాయాలను గౌరవించడం తప్ప. అవమానించడం సరికాదు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ క్షమాపణ చెప్పి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి తెలంగాణ మహిళలతో విదేశీ మహిళల కాలు కడిగించటం కాంగ్రెస్ ప్రభుత్వ బానిసత్వానికి మహిళలపై ద్వేషభావానికి నిదర్శనం ఇది తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవం మీద దాడి తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ అభిమానాన్ని అందాల పోటీ కి వచ్చిన సుందరిమణుల పాదాల దగ్గర పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళ అధ్యక్షురాలు శిల్పారెడ్డి తీవ్రంగా ఖండించారు అందాల పోటీలు భాగంగా రామప్ప దేవాలయం సందర్శనకు వచ్చిన సుందరిమణుల కాళ్ళను తెలంగాణ ఆడపడుచుల చేత కడిగించటం ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారు దళిత గిరిజన మహిళల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీరు మరింత అవమానకరం ఈ దారుణ చర్యకు రాష్ట్ర ప్రభుత్వ క్షమాపణ చెప్పి ఈ కార్యక్రమం నిర్వాహకులపై సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు తెలంగాణ గౌరవించే సమ్మక్క సారక్క పుట్టిన ఏరియాలో ఈ సంఘటన జరగటం చాలా బాధాకరం ప్రతి ఒక్కరు గౌరవం తప్పనిసరి అందాల పోటీలకు వచ్చిన సుందరి మనుల గౌరవం తగ్గకుండా చూసుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం గా ఉండాలి తెలంగాణ ప్రజల ఆత్మగౌరాన్ని మన సంస్కృతిని మహిళా గౌరవాన్ని కాపాడటం మన బాధ్యత అని అన్నారు హుజూర్నగర్ రూరల్

# భూషయ్య కుటుంబానికి అందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ భరోసా ఆర్థిక సాయం



పాలేరు, మే 15 ( నిజం చెపుతాం న్యూస్) కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో ఇటీవల మరణించిన దేవల భూషయ్య దశ దినకర్మ కార్యక్రమం సందర్భంగా వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, స్థానిక మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పని సరోజన, స్థానిక మరియు మండల కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేవలం 16 నెలల్లో కాంగ్రెస్ సర్కార్ చేసిన ప్రజాసంక్షేమాలు

పాలేరు, మే 15 ( నిజం చెపుతాం న్యూస్ ) ఉచిత బస్సు ప్రయాణం,రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల, రూ|| 500/- గ్యాస్ సబ్సిడీ,గృహజ్యోతి-200 యూనిట్లు%ళ%ఉచిత విద్యుత్%రి%,రైతు భరోసా 7500 కోట్లు మంజూరు,రైతు భీమారైతు ఋణమాఫీ-21 వేలకోట్లసన్న వడ్లకు 500 బోనస్,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 6000ం6000=12000/-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు,53 వేల పైగా ఉద్యోగాల కల్పన,బిసి కులగణనకు క్యాబినెట్ ఆమోదం,యస్సి వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం, ఎస్సీ,ఎస్టి,బీసీ మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికై రాజీవ్ యువ వికాసం పథకం, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు నియోజకవర్గాలవారీగా 200 కోట్లు మంజూరు,భద్రాద్రి రామలయ అభివృద్ధి 34 కోట్లు మంజూరు,నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం,భూమి సంరక్షణకై "భూభారతి పథకం" అమలు చేయబోయే మిగతా పథకాలు, రాష్ట్ర బడ్జెట్ ని బట్టి కాలక్రమేణా అమలుచేయడానికి కాంగ్రెస్ సర్కార్ సిద్ధం. తుంబూరి దయాకర్ రెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి, మాధురి మేడం, ప్రసాద్ రెడ్డి, నేలకొండపల్లి మండలం మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,




మాజీ మార్కెట్ కమిటీ నేలకొండపల్లి చైర్మన్ శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు.

# కలెక్టర్ సాబ్ జర దేకో ఇదర్





## -గొమ్ముగూడెం,కుదునూరు, రేగుంట, గొల్లగూడెం కేంద్రంగా సొసైటీ ర్యాంపులా? డి సిల్టింగ్ ర్యాంపులా ?

## -సీసీ కెమెరాలేవి?

## -నిద్రమత్తులో మైనింగ్ టిజిఎండిసి అధికారులు

## -తెలంగాణ ఇసుకపై వాలిన ఆంధ్ర గద్దల

చర్ల,మే15(నిజం చెపుతాం) ఉమ్మడి ఖమ్మం బ్యూరో:సీఎం ఆదేశాలు అందుకున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు చర్ల మండలంలోని ఇసుక ర్యాంప్ ల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.రెండుమూడు రోజులకోసారి ర్యాంపుల్లో ప్రత్యేక్షమై ఇసుకాసురుల్లో గుబులు పుట్టించారు.అక్రమాలు అక్రమార్కుల ఆటలు కట్టించే విధంగా దగ్గరుండి పర్యవేక్షించారు.దీంతో ఇసుక ర్యాంప్ ల్లో జరుగుతున్న అక్రమాలకు ఎక్కడికక్కడ చెక్ పడిందనే చెప్పాలి!ఇదంతా గతం! కట్ చేస్తే షరామామూలే మళ్ళీ ఎప్పటిలాగే ఇసుక మాఫియా బరితెగింపులకు గోదారమ్మ ఘోషిస్తోంది! భారీ యంత్రాలతో గోదావరి గర్భంను అక్రమార్కులు చీల్చి చెండాడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది క్యూబిక్ మీటర్ల ఇసుకను అమ్మేందుకు పథకం పన్నుతున్నారు.వివరాల్లోకి వెళితే గొమ్ముగూడెం కేంద్రంగా కొత్తగట్ల ట్రైబల్ మహిళా సొసైటీ పేరిట ఇసుక ర్యాంప్ మంజూరు అయ్యింది.అయితే సొసైటీ నిబంధనల ప్రకారం మనుషులతో ట్రక్టర్ల ద్వారా ఇసుకను డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉండగా సదరు రైజింగ్ కాంట్రాక్టర్ నిభందనలు విరుద్ధంగా గోదావరిలో జేసిబి యంత్రాలు పెట్టి టిప్పర్ల ద్వారా ఇసుక డంపింగ్ చేపట్టాడు.తామేమీ తక్కువ అన్నట్లు కుదునూరు సొసైటీ ఇసుక ర్యాంప్ సైతం ఇదే తరహాలో డంపింగ్ చేపట్టారు.తమ ఇసుక అమ్మాకాలకు కరకట్టను కేంద్రంగా ఎంచుకున్నారు.గత పదిహేను రోజులుగా ఈ తతంగం జరుగుతున్న ఈ సారి ఏ అధికారి సైతం ఇటువైపు చూడడం లేదు ఏ కలెక్టర్,ఏ ఎస్పీ ఆకస్మికంగా తనిఖీలు చెయ్యడం లేదు! కారణం ఏమైనప్పటికీ ప్రజలు మాత్రం ఇటు అధికారు అటు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కేవలం అధిక లోడ్ వెళితేనే తనిఖీలా? నిబంధనలకు విరుద్ధంగా(అక్రమంగా)తవ్వితే చర్యలు ఏమి ఉండవా అంటూ మండిపడుతున్నారు!ఉన్నత అధికారుల తీరే అలా ఉంటే తమను అడిగింది ఎవరు అన్నట్లు స్థానిక అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక అక్రమాలకు అండగా నిలుస్తోంది అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.అదే నిజం కాకపోతే గోదావరి సాక్షిగా జరుతున్న అక్రమ మైనింగ్ ను ఎందుకు అరికట్టడం లేదనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో నూతన ఇసుక పాలసీ, అక్రమాల కట్టడి అంటూ తెగ హడావుడి చేసిన రేవంత్ సర్కారు ఇప్పుడేందుకు మౌనం వహిస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇసుక అక్రమాలు ఇలాగే జరిగితే బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా స్పందించి ఇసుక ర్యాంప్ లో జరుగుతున్న అతిక్రమణపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. కరకట్టపై భారీ ఇసుక నిల్వలు చోద్యం చూస్తున్న అధికారులు కుదునూరు సమీపంలోని కరకట్టపై బారీగా ఇసుక నిల్వలు దర్శనమిస్తున్నాయి.కుదునూరు కేంద్రంగా సాగుతున్న ఇసుక ర్యాంప్ కు సంబంధించిన ఇసుక నిల్వలుగా తెలుస్తోంది.అయితే ఎటువంటి అనుమతులు లేకుండానే పెద్ద ఎత్తున ఇసుక నిల్వ చెయ్యడం అనేక విమర్శలకు తావునిస్తోందనే చెప్పాలి.సామాన్య ప్రజలు అటువైపు వెళితేనే ఆంక్షలు విధించే అధికారులు బారీగా ఇసుక నిల్వలు చేసినప్పటికీ నోరు విప్పడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇసుక కాంట్రాక్టర్లు ఇరిగేషన్ అధికారుల మధ్య లోపాయికారీ ఒప్పందాలు ఏమైనా జరిగాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైన అధికారులు స్పందించి అనుమతులు లేకుండానే ఇసుక నిల్వలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తున్నాయి.

# ఎలాంటి అనుమతులు లేకుండా... అక్రమ ఇసుక క్వారీ..





## -ఆదివాసీల అమాయకత్వంతో.. ఆసరగా రేజింగ్ కాంట్రాక్టర్..

చర్ల మే 15 (నిజం చెపుతాం) ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక వారి తవ్వకాలు జరుపుతున్న

కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో గల రేగుంట రామాంజపురం రెవెన్యూ గ్రామాల సరిహద్దుల్ని గురువారం గొండ్వాన సంక్షేమ పరిషత్ బృందం పరిశీలించారు చర్ల మండలం సుబ్బంపేట గ్రామపంచాయతీ పరిధిలోగల గొల్లగూడెం బి ఎస్ రామయ్య నగర్ గ్రామానికి ఎలాంటి ఇసుక రీస్ అనుమతులు మరియు రెవెన్యూ బౌండరీస్ లేనప్పటికీ రేజింగ్ కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా రామాంజపురం రేగుంట రెవెన్యూ గ్రామాలలో గల ఇసుకను రాత్రికి రాత్రే సుమారు 50 వేల క్యూబిక్ మీటర్లు ఇసుకను డంపింగ్ చేసి లాట్లు పోశారు. అట్టి ఇసుకను రెవెన్యూ అధికారులు విచారణ చేసి సీజ్ చేయాలని, ఆదివాసులు డిమాండ్ చేసారు ఇరిగేషన్ మైనింగ్ శాఖ అధికారులు రెవెన్యూ రికార్డులు పరిశీలించకుండా గుడ్డిగా ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు.ఏజెన్సీలో బలమైన పెస చట్టాన్ని ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో పెస గ్రామసభ స్థానిక అధికారులు ఎందుకు నిర్వహించలేదని, మండిపడ్డారు. ఏజెన్సీ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ పీవో తగు చర్యలు తీసుకోకపోతే ఆదివాసులు ఉద్యమిస్తారని అన్నారు. సహకార పరపతి చట్టం లో ఒక్క రెవెన్యూ గ్రామానికి ఒక్క సొసైటీ నిబంధన ఉన్నప్పటికీ చట్టాన్ని పక్కనపెట్టి రెవిన్యూ గ్రామాలు లేకపోయినా మాక్స్ సొసైటీ రిజిస్ట్రేషన్లు చేపిస్తూ గిరిజనేతర రేజింగ్ కాంట్రాక్టర్లు అమాయక ఆదివాసులకు ఆశ చూపిస్తూ ఇసుకను తోడేళ్లగా తోలుకెళు న్నారని, విమర్శించారు. సహకార సంఘం అధికారులు కూడా ముందు ముందు మ్యాక్స్ సొసైటీలు చేయకుండా సహకార సంఘం చట్టానికి లోబడి రెవెన్యూ గ్రామాలకు మాత్రమే సొసైటీ చేయాలని, అన్నారు. ఈ అక్రమ ఇసుక విషయమై స్థానిక తాసిల్దార్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీలు సరియం.రవీంద్ర సరియం. సుధాకర్ బుగ్గా. శ్రీరామూర్తి సరియం. వెంకటేష్ సరియం. ప్రకాష్ యలగాల. చందారావ్ ఇర్ప. ప్రకాష్ పూనెం. వరప్రసాద్ పాయం. సత్యనారాయణ ఇర్ప. ప్రకాష్ దొర తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న భూ భారతి

## -మొత్తం 198 దరఖాస్తుల స్వీకరణ



బోనకల్, మే 15. నిజం చెపుతాం:బోనకల్ మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో గురువారం నిర్వహించిన భూభారతి పథకం కార్యక్రమానికి గ్రామస్తులు విశేష స్పందన చూపారు. భూములకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారార్థంగా ప్రభుత్వం ప్రారంభించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో మొత్తం 198 దరఖాస్తులను తహసీల్దార్ చందర్ స్వీకరించారు. భూ హక్కుల పత్రాల్లో సవరణలు, ఖాతా భేదాలు, వారసత్వ లావాదేవీలు వంటి అంశాలపై స్థానిక రైతులు, భూ యజమానులు సమస్యలను అధిక సంఖ్యలో వినిపించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ చందర్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి తగిన పరిష్కారాన్ని అందిస్తాం. భూభారతి పథకాన్ని గ్రామస్థులు చక్కగా వినియోగించుకుంటుండడం సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ మైథిలి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోటకూర వెంకటేశ్వర్లు టిడిపి నాయకుడు మరీదు బరకయ్య యువజన కాంగ్రెస్ నాయకుడు బుంగ నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్ పొందిన ఎనుముల రుక్మిణికి కల్లూరు




### -ఎంపీడీవో చంద్రశేఖర్ గొప్ప సన్మానం చేయడం జరిగింది...

తల్లాడ మే 15 (నిజం చెప్తాం) ఈరోజు కల్లూరు మండలం కల్లూరు లో హ్యూమన్ రైట్స్ పౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ గా గత నాలుగు సంవత్సరాల నుండి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బోర్డుపాటి దాసు సారధ్యంలో మానవ హక్కుల పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేస్తున్న క్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు గుర్తించి 22 ప్రభుత్వ కమిటీలలో తీసుకోవటం జరిగినది 30 అవార్డ్స్ కూడా తీసుకోవడం జరిగినది అదేవిధంగా సౌత్ ఆఫ్రికా నుండి డాక్టరేట్ పట్టా కూడా డాక్టర్ దాసు గారి సమక్షంలో ఇవ్వడం జరిగినది అది గమనించిన కల్లూరు ఎంపీడీవో చంద్రశేఖర్ ఈరోజు డాక్టర్ యనమల రుక్మిణి శాలువాతో సన్మానించడం జరిగినది యొక్క సన్మానానికి ముఖ్య అతిథులుగా నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ దాస్ హ్యూమన్ రైట్స్ పౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ చిన్న ఏసు ఖమ్మం జిల్లా కన్వీనర్ లక్ష్మి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంగతాయి తదితరులు పాల్గొని ఈ యొక్క సన్మాన కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది తెలంగాణ స్టేట్ అధ్యక్షులు

# డాక్టర్ రేట్ తేల్లూరి చిన్న ఏసు కు కల్లూరు ఎంపీడీవో




-

### చంద్రశేఖర్ గొప్ప సన్మానం చేయడం జరిగింది..

తల్లాడ మే 15 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందినటువంటి తేల్లూరి చిన్న ఏసు గత నాలుగు సంవత్సరాల నుండి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ గా నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు సారధ్యంలో మానవ హక్కులపై చట్టాలపై అవగాహన కార్యక్రమంలో చేస్తున్న క్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సేవ చేసేటటువంటి వారు గుర్తించి 28 ప్రభుత్వ కమిటీలలో 20 అవార్డ్స్ ఇవ్వటం జరిగినది అదేవిధంగా ఈ ప్రజల పట్ల చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి సౌత్ ఆఫ్రికా వారు డాక్టర్ రేటు పట్టా ఇవ్వటం జరిగినది ఇది గమనించిన కల్లూరు ఎంపీడీవో చంద్రశేఖర్ ఈరోజు డాక్టర్ చిన్న యేసును శాలువాతో సన్మానించడం జరిగినది యొక్క సన్మాన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు పాలక మండల సభ్యులు ఎనుముల రాము ఖమ్మం జిల్లా కన్వీనర్ లక్ష్మి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంగతాయి తదితరులు పాల్గొని యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది తెలంగాణ స్టేట్ అధ్యక్షు

# వర్షాకాలంలో చెరువును తలపిస్తున్న మణుగూరు మున్సిపాలిటీ ఆదర్శనగర్ ...




### -రాకపోకలు బంద్ ...
### -సీసీ రోడ్డు మంజూరు చేయమని స్థానిక ఎమ్మెల్యేకి వినతి పత్రం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం వర్షాకాలం సమీపిస్తుండడంతో మణుగూరు మున్సిపాలిటీలోని ఆదర్శనగర్ కాలనీ డాకూరి వసంతరావు ఇంటి నుండి ముత్యాలమ్మ గుడి వరకు 13వ వార్డు ప్రజలు సిసి రోడ్డు లేక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో మణుగూరులోని ఆదర్శనగర్ కాలనీ బురదమయంగా మారి కనీసం రాకపోకలు లేకపోవడంతో చెరువున తలపిస్తోందని గతంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోకపోవడంతో యం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు కు సిసి రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని మణుగూరు మున్సిపాలిటీ ఆదర్శనగర్ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్న పిల్లలు వృద్ధులు వర్షాకాలంలో కాలిబాటన వెళ్లాలంటే నరకం చూస్తున్నారని రోడ్డుపైన నీళ్లు నిలిచి ఉండి ఏక్కడ ఏం జరుగుదుందో అని తెలియక నరకం చూస్తున్నాం అని ఆదర్శనగర్ కాలనీకి సిసి రోడ్డు మంజూరు చేయాలని స్థానిక పినపాక ఎమ్మెల్యే పాయ%శీ% వెంకటేశ్వర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షాకాలంలో ఆదర్శనగర్ కాలనీలో సిసి రోడ్డు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చిన్నపిల్లలు వృద్ధులు వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇకనైన ఆదర్శనగర్ కాలనీకి సిసి రోడ్డు మంజూరు చేయాలని మూకుమ్మడిగా సంతకాల సేకరణ చేపట్టి ఎమ్మెల్యేకి వినతిపత్రం అందించేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో పి పుల్లయ్య, పి సీత, ఏ అలివేలు, శాంతకుమారి ,మంగమ్మ, లక్ష్మి, సీతారాములు, స్వరూప, రాణి ,శ్రీనివాసులు, నార మని, పద్మ తదితరులు పాల్గొన్నారు..

# జన్నారం అటవీ బీట్ ఆఫీసర్ సస్పెన్షన్

### -డిప్యూటీ రేంజర్ కు మెమో



జన్నారం, మే15 (నిజం చెపుతాం న్యూస్): విధుల్లో నిర్లక్ష్యం వహించారనే అభియోగం మేరకు మంచిర్యాల జిల్లా కవ్వాల పులుల అభయారణ్యంలోని జన్నారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్ ను సస్పెండ్ చేసినట్లు కవ్వాల టైగర్ రిజర్వ్ సీఎఫ్, మంచిర్యాల ఎఫ్డీపీటీ శాంతారాం తెలిపారు. గురువారం స్థానిక అటవీశాఖ క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. జన్నారం డిప్యూటి రేంజ్ ఆఫీసరు తిరుపతికి మెమో జారిచేసినట్లు ఆయన చెప్పారు.అభయారణ్యంలోని జన్నారం అటవీ బీటులోని కొత్తూరుపల్లి గ్రామ సమీపంలో ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ అడవుల్లో గతంలో గిరిజనులు అక్రమంగా గుడిసెలు వేసుకుని అక్కడే ఉంటున్నారు. గత రెండు నెలల క్రితం ఇదే ప్రాంతంలో ఉన్న 22 మంది గిరిజనులు గుడిసెలను మూకుమ్మడిగా అటవీ అధికారులు దాడులు చేసి తొలగించారు. అయినప్పటికీ మళ్లీ అదే ప్రదేశంలో గిరిజనులు గుడిసెలు వేసుకున్నారని, తాను బుధవారం సాయంత్రం వచ్చి చూసే వరకు తమసంబంధితఅటవీఅధికారులుపట్టించుకోలేదని, ఈ మేరకు అటవీ భూములను సరక్షించడంలో నిర్లక్ష్యం వహించారనే అభియోగం మేరకు బీట్ ఆఫీసర్ ను సస్పెండ్ చేస్తూ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కు మెమో జారీ చేసినట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు సస్పెన్షన్, మెమో ఆదేశాలను జన్నారం ఎఫ్డీఓ కార్యాలయం రేంజ్ కు పంపినట్లు ఆయన చెప్పారు.

# బ్యాంక్ సంబంధిత ఆప్ లను వినియోగించుకోవాలి

జన్నారం, మే 15, (నిజం చెపుతాం న్యూస్): డిజిటల్ పేమెంట్ చేసే ఖాతాదారులు, ప్రజలు ఆయా బ్యాంకులకు సంబంధించిన ఆప్ లను మాత్రమే వినియోగించాలని జన్నారం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మహేష్ సూచించారు. గురువారం ఉదయం ఆయన మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్ ల కోసం ప్రజలు థర్డ్ పార్టీ యాప్లను వినియోగిస్తున్నారని ఇటీవల కాలంలో థర్డ్ పార్టీ యాప్ లలో జరిగిన లావాదేవీలలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని ఖాతాదారులు , ప్రజలు బ్యాంక్ సంబంధిత యాపులను వాడితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన సూచించారు. ఈ విషయాన్ని ప్రజలు , ఖాతాదారులు గమనించాలని ఆయన కోరారు.

# నేత్రపర్వ%శీ%గా శ్రీరామ యజ్ఞం !



జన్నారం, మే 15, (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇంధన్ పల్లి గ్రామంలోని నాయకపు గూడలో ఉన్న హనుమాన్ ఆలయంలో శ్రీరామ యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం ఆ దేవాలయంలో శ్రీరామ యజ్ఞం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది దీంతో గురువారం వేద పండితులు కాకరయ్య శర్మ ఆధ్వర్యంలో దేవాలయం ఆవరణలో శ్రీరామ యజ్ఞాన్ని నిర్వహించారు. దీంతో దేవాలయం పరిసరాలలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో పని చేసే వారికి గుర్తింపు




### -కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే వారికే పార్టీ పదవులు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్
### - గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు నూతన కమిటీలు

తలమడుగు మే 15( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండలంలోని రుయ్యడి గ్రామం లో తాంసీ తలమడుగు భీంపూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ అధ్వర్యంలో సంస్థాగత నిర్మాణం సన్నహక విస్తృత స్థాయి సమావేశము ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హాందాన్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్లా సత్యనారాయణ హాజరయ్యారు ఈ సందర్భంగా తాహిర్ బిన్ హాందాన్ మాట్లాడుతూ పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయ నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుందని క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలన్నారు అలాగే చిట్లా సత్యనారాయణ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మన అందరము కలిసికట్టుగా పని చేయాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సీనియరు నాయకులు నరేష్ జాదవ్ మాజి జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ తలమడుగు బీంపూర్ తాంసి మండల అధ్యక్షులు కళ్యాణ రాజేశ్వర్ అశోక్ కౌడాల నారాయణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి తలమడుగు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయి కిరణ్ గాజుల సాంబాశివ్ ఉడుగు రాకేష్ నాయకులు కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా “కొంచమైతే వెలుతురే” పుస్తక ఆవిష్కరణ




### - సాహితి ప్రియులు అభిమానులు శ్రేయోభిలాషుల మధ్య అట్టహాసంగా పుస్తకం ఆవిష్కరణ
### - రచయిత బొల్లారపు బాబన్న కు పలువురి ప్రశంసలు

తలమడుగు మే 15( నిజం చెపుతాం ప్రతినిధి ): రచయిత బొల్లారపు బాబన్న రాసిన కొంచె మైతే వెలుతురే కవిత పుస్తకం ఆవిష్కరణ జిల్లా కేంద్రం లోనో జిల్లా పరిషత్ హాల్ లో అతిథులు శ్రేయోభిలాషులు అభిమానుల మధ్య ఐత్యారం ముచ్చట్లు ఆధ్వర్యంలో అట్టహాసంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమనీకి హాజరు అయిన తలమడుగు మండల తాజా మాజీ జెడ్పిటిసి సభ్యుడు గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని పేదరికం అణచివేత వివక్షత చూసి చలించి కవితలు రాస్తాడు ఆ కోవలోకి చెందిన వ్యక్తి బాబన్న అని కేవలం రచయిత గానే కాకుండా విలేకరిగా ఉపాధ్యయుడు గా రాజకీయ రంగాల్లో పనిచేసిన నాయకుడు గా తన యొక్క జీవిత అనుభవాల సారాంశమే కవిత్వం రాయడానికి ఎంతో ఉపయోగపడ్డయని అన్నారు ఇదివరకు ఆయన మూడు కవిత సంపుటిలు రాయడం అవి మంచి ఆదరణ పొందడం అభినందనీయం అని అన్నారు భవిషత్తులో ప్రజలకు సమాజానికీ ఉపయోగపడే మరిన్ని పుస్తకాలు అందించాలని దానికి కావాల్సిన నావంతు సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కళ్యాణం రాజేశ్వర్ మాజీ సర్పంచ్ విట్టల్ మాజీ ఎంపిటిసి వెంకన్న యాదవ్ రావుల నారాయణ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై కారు బైక్ ఢీ !!

జన్నారం, మే 15, (నిజం చెపుతాం న్యూస్): జన్నారంలోని ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. జన్నారంలోని సాయిబాబా దేవాలయం సమీపంలో ఉన్న ప్రధాన రహదారిపై కారు-మోటార్ బైక్ ఢీ కొన్నాయని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తిని ఉట్నూర్ మండలంలోని బీర్సయిపేట గ్రామానికి చెందిన రవిగా స్థానికులు గుర్తించారు. జన్నారం పోలీసులు క్షతగాత్రుణ్ణి లక్షెట్టిపేట ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు అందాల్సి ఉంది.




# బోథ్ నియోజకవర్గ స్థానానికి ప్రత్యేక గుర్తింపు ఇస్తా శీ...

### -రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హంధాన్



ఇచ్చోడ మే 15(నిజం చెబుతాం) ఈరోజు ఇచ్చోడ మండలంలోని వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో బోత్ నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకత్వ నిర్మాణంలో గుర్తింపు కలిగిన స్థానాన్ని ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హంధాన్ పేర్కొన్నారులి ఇచ్చో డ మండల కేంద్రంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఇచ్చో డ గుడిహత్నూరు సిరికొండ మండలాలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హంధాన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బాధ్యతల్లో ఉన్నప్పుడు బోథ్ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపుని ఇచ్చారని, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాపాలన అధికారంలో ఉండడం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సాహంగా ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా పథకాలను ప్రజల

# రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హంధాన్





ఇచ్చోడ మే 15(నిజం చెబుతాం) ఈరోజు ఇచ్చోడ మండలంలోని వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో బోత్ నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకత్వ నిర్మాణంలో గుర్తింపు కలిగిన స్థానాన్ని ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హంధాన్ పేర్కొన్నారులి ఇచ్చో డ మండల కేంద్రంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఇచ్చో డ గుడిహత్నూరు సిరికొండ మండలాలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హంధాన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బాధ్యతల్లో ఉన్నప్పుడు బోథ్ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపుని ఇచ్చారని, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాపాలన అధికారంలో ఉండడం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సాహంగా ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే ధ్యేయంగా బుత్ స్థాయిలో బలపడాలని పిలుపునిచ్చారులి ఈనెల 30వ తారీకు వరకు ఆదిలాబాద్ జిల్లాకు అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులను ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు పార్టీ అంతర్గత వేదికల మీద సమస్యలు పరిష్కరించుకోవాలి బహిరంగంగా ఎవరైనా మాట్లాడితే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశీలకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ అడ్డి బోజ రెడ్డి, ఇచ్చో డ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొటేస్ సత్య వతి కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరాంచు శ్రీకాంత్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు నరేష్ జాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, అధ్యక్షులు యువజన కాంగ్రెస్ మైనార్టీ చెర్మన్ ముస్తఫ్ఫా లక్ష్మాన్ నియోజకవర్గ అధ్యక్షులు మండలాల అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# సీడ్ కంపెనీలకు మంత్రి సీతక్క హెచ్చరిక

### -రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం



హైదరాబాదులోని అగ్రికల్చర్ డైరెక్టరేట్ కార్యాలయంలో విత్తన కంపెనీల ప్రతినిధులతో మంత్రి సీతక్క సమావేశం అయ్యారు. వాజేడు, వెంకటాపూర్ మండలాలతో పాటు కన్నాయిగుడెంలోనకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలని కంపెనీ ప్రతినిధులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ పక్షంలో కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టి, క్రిమినల్ చర్యలు చేపడుతామని హెచ్చరించారు. విత్తన కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా, పలువురు వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా పలు సీడ్ కంపెనీల తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేసి.. నకిలీ విత్తనాలతో నష్టపోయిన పంటలను, రైతులను వివరాలను సేకరించి అనుగుణంగా రైతులకు కంపెనీల ద్వారా నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్కు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. నకిలీ విత్తనాలను సరఫరా చేసే సహించేది లేదని.. క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్లో వేస్తామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

# నరేందర్ నగర్ లో పర్యటించిన లిఅంబర్ పెట్

### -కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్:మే 15( నిజం చెబుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి నరేంద్ర నగర్ లో పర్యటించి స్థానికంగా డ్రైనేజీ సమస్య ఉండడంతో సంబంధిత సిబ్బందిని పిలిపించి డిసిల్టింగ్ పనులను చేయించి, స్థానికంగా మ్యాన్ హెూల్స్ పాడైపోయినటువంటి స్థానంలో నూతన మాన్ హెూల్స్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు తెలియజేసి, స్థానిక ప్రజలకు మంచినీటి సమస్య ఏమైనా ఉందా అని ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ ప్రదీప్ కుమార్, సిబ్బంది రాజేష్, స్థానిక ప్రజలు మరియు బిఆర్ఎస్ నాయకులు చంద్రయ్య,చిన్న, నరేంద్ర చారి,భాస్కర్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి సర్కిల్ జోనల్ కమిషనర్ ని కలిసిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎల్.

శేరిలింగంపల్లి, మే 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టి భోర్కాడే హేమంత్ ఐఏఎస్ ని వారి జోనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎల్ వెంకటేష్ ముదిరాజ్ అనంతరం జోనల్ కమిషనర్ కి నియోజకవర్గంలోని సమస్యలపై వివరించడం జరిగింది సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కారం చేసే విధంగా ముందుకు సాగుతామని జోనల్ కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మయ్య అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# 10వ తరగతి ఫలితాల్లో నల్లగండ్ల విద్యార్థుల ప్రభంజనం.




శేరిలింగంపల్లి, మే 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) – శేరిలింగంపల్లి ప్రభుత్వం విడుదల చేసిన సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో నల్లగండ్ల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ యు. వాణి మాట్లాడుతూ తమ విద్యార్థులైన జి.ప్రణయ్ రెడ్డి 493/500, యస్.నికుంజ్ విశాల్ 493/500, ఆధినాథ్ జె నాయర్ 492/500, కె. నిషాంత్ 491/500, చింతా నిష్రా 491/500, మార్కులు సాధించి విజయ ఢంకా మోగించారని తెలిపారు.ఇదేవిధంగా 489 మార్కులు ఒక్కరికి, 488 మార్కులు ఏడు మంది విద్యార్థులకు, 487 మార్కులు తొమ్మిది మంది విద్యార్థులకు, 486 మార్కులు పదిమంది విద్యార్థులకు,ఇలా 470 మార్కుల పైన 34 మంది విద్యార్థులు సాధించారని, పాఠశాల యావరేజ్ మార్కు 437/500, మ్యాథమెటిక్స్ మరియు హిందీ సబ్జెక్టులలో వందకి వంద మార్కులు కూడా విద్యార్థులు సాధించాలని తెలిపారు. వీటితో పాటుగా 100 శాతం పాస్ పర్సంటేజ్ తో ఉత్తీర్ణత సాధించి మరో మారు తమ సత్తా చాటారనీ, అందుకుగాను విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆమె పాఠశాలకు ఆహ్వానించి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ తన పిల్లలను అన్ని రకాలుగా తీర్చిదిద్ది, ఇంత మంచి రిజల్ట్స్ సాధించేలా చేసిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు . శ్రీ చైతన్య యాజమాన్యం వారు ఈ అద్భుతమైన రిజల్ట్స్ సాధించడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. శేరిలింగంపల్లి, మే 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి ప్రభుత్వం విడుదల చేసిన సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో నల్లగండ్ల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ యు. వాణి మాట్లాడుతూ తమ విద్యార్థులైన జి.ప్రణయ్ రెడ్డి 493/500, యస్.నికుంజ్ విశాల్ 493/500, ఆధినాథ్ జె నాయర్ 492/500, కె. నిషాంత్ 491/500, చింతా నిష్రా 491/500, మార్కులు సాధించి విజయ ఢంకా మోగించారని తెలిపారు.ఇదేవిధంగా 489 మార్కులు ఒక్కరికి, 488 మార్కులు ఏడు మంది విద్యార్థులకు, 487 మార్కులు తొమ్మిది మంది విద్యార్థులకు, 486 మార్కులు పదిమంది విద్యార్థులకు,ఇలా 470 మార్కుల పైన 34 మంది విద్యార్థులు సాధించారని, పాఠశాల యావరేజ్ మార్కు 437/500, మ్యాథమెటిక్స్ మరియు హిందీ సబ్జెక్టులలో వందకి వంద మార్కులు కూడా విద్యార్థులు సాధించాలని తెలిపారు. వీటితో పాటుగా 100 శాతం పాస్ పర్సంటేజ్ తో ఉత్తీర్ణత సాధించి మరో మారు తమ సత్తా చాటారనీ, అందుకుగాను విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆమె పాఠశాలకు ఆహ్వానించి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ తన పిల్లలను అన్ని రకాలుగా తీర్చిదిద్ది, ఇంత మంచి రిజల్ట్స్ సాధించేలా చేసిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు . శ్రీ చైతన్య యాజమాన్యం వారు ఈ అద్భుతమైన రిజల్ట్స్ సాధించడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.

# నాగిళ్ళలో షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లోని వస్తువులు దగ్ధం



మాడ్గుల మే 15(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని నాగిళ్ళ గ్రామానికి చెందిన వరలక్ష్మి అనే మహిళ ఇంటిలో విద్యుత్ సర్క్యూట్ తో రిఫ్రిజిరేటర్ లోని కండెన్సర్ పేలిపోవడం వల్ల ఇంట్లోని విలువైన సామాగ్రి దగ్ధం కావడం వల్ల ఐదు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితురాలు చెప్పారు.ఈ మంటలలో భూమికి సంబంధించిన పాసుబుక్కులు, బట్టలు,వంట సామాగ్రి తో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్ధం అయ్యాయని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు. నిరుపేద కుటుంబానికి చెందిన వరలక్ష్మి కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించేలా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని సింగిల్ విండో డైరెక్టర్ బొజ్జ జగ్పాల్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ ఉడుతల యాదయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు బాలరాజు గౌడ్,వెంకటయ్య గౌడ్ చెప్పారు.

# ఫిరోజ్ నగర్ భూభాగోతం



మాడ్గులమే15(నిజంచెపుతాం):మాడ్గులమండలంలోనినాగిళ్ళగ్రామంవెన్యూశివారులోనిసర్వేనెంబర్లు328,329,330,476నుండి479,481,482,490,491,497నుండి505,507,508,509,517,527,528,531,536,538,539,540,542,544,546,547,550,551,552,553,557,561,562,564,565,566, వీటితోపాటు ఇంకొన్ని సర్వే నెంబర్లలో 184 ఎకరాల వ్యవసాయ భూమికి 1950 సంవత్సరానికి ముందు నుండి నాగిళ్ళ గ్రామానికి చెందిన రౌతు సుబ్బడు అనే ఖాస్తు దారున్ని ఇనాంధారునిగా మార్చి ఫిరోజ్ నగర్ కు చెందిన ఓ దొర బంధువుగా మార్చుకున్నారని కొంతమంది గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఆ పేరును ఫిరోజ్ నగర్ కు చెందిన ఓ దొర అత్యాశతో క్రమ క్రమంగా 2007లో మందముల సుబ్బారావుగా రికార్డులల్లో మార్చినట్లు నాగిళ్ళ గ్రామానికి చెందిన మాదిగ జంగయ్య, వీరితోపాటు ఇంకొందరు ఆరోపిస్తున్నారు.ఈభూములపై1975 సంవత్సరం నుండి ఇప్పటివరకు అదే గ్రామానికి చెందిన ఓ దొరకు గ్రామంలోని కొంత మందికి వివాదం జరుగుతున్న విషయం మండల ప్రజలందరికీ తెలిసినదే.ఈ భూమి 1960 సంవత్సరం నుండి షేర్ అలీ, జహంగీర్ అలీ,మాదిగ జంగయ్య,కొత్త మల్లయ్య,రాజయ్య మేమందరం సర్వే నెంబర్లు 517,547,551552,557,564,565,566,568లలో 52 ఎకరాల భూమి సాగు చేసేవారమని వారు చెప్పారు.రికార్డులలో కూడా మా పేరు ఉందని వారు తెలిపారు.ఈ భూమిని ఫిరోజ్ నగర్ లోని కొంతమంది భూములున్న రైతులే కజె యడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నట్టు వారు ఆరోపించారు.ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ అధికారులు ఈభూములపై చొరవ చూపి గత 60యేండ్లుగా కాస్తులో ఉన్నవారికి హక్కులు కల్పించవలసిందిగా వారు కోరారు.

# కారణజన్ముడు నరేంద్రమోడీ...

### -భారత ఘనవిజయాన్ని చూసి కుమిలిపోతున్న, నలిగిపోతున్న దుర్జనుల చూసి నవ్వుకుందాం



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 15 (నిజం చెపుతాం)అగ్రదేశం, అసాధారణ సైనిక పాఠవం ఉన్న అమెరికా ఆఫ్ఘనిస్తాన్ పై దశాబ్దాలు యుద్ధం చేసినా కూడా తన కంట్రోల్ లోకి తెచ్చుకోలేకపోయింది.అమెరికాను మించిన రష్యా కూడా ఉక్రెయిన్ పై సంవత్సరాలుగా యుద్ధం చేస్తున్నా కంట్రోల్ లోకి తెచ్చుకోలేకపోతోంది. అయితే... మన భారత్ మాత్రం పాకిస్తాన్ మీద కేవలం 25 నిమిషాలు ట్రయల్ వార్ తో పాకిస్తాన్ ను అష్టదిగ్బంధనం చేసి కాళ్ల బేరానికి తెచ్చింది. శ్రీకృష్ణతత్వం, శ్రీరాముని బాణం వాడి తెలిసిన భారత ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని భారతీయ యుద్ధ నైపుణ్య బృందం ఇండియన్ జేమ్స్ బాండ్ అజిత్ దోవల్ ది ఫ్రైడ్ ఆఫ్ ఇండియా మరియు యుద్ధంలో ప్రాణాలకు తెగించి పాకిస్తాన్ వెన్ను విరిచేసిన త్రివిధ దళాలకు అశేష భారతావని తరపున కృతజ్ఞతలు, అభినందనలు. రాజు అంటే శత్రువులను చంపడమే కాదు తన దేశాన్ని ఎలా రక్షించుకోవాలనే రాజనీతి తెలిసి ఉండాలి. ప్రపంచానికి తన దేశం యొక్క శక్తిసామర్థ్యాలను చూపించి, మెప్పించి ఒకింత ఉలికిపాటుకు గురి చేయగలిగే లాజిక్ తెలిసి ఉండాలి. సంవత్సరాలు యుద్ధం చేసి తన దేశ ఆర్థిక వ్యవస్థను దిగజార్చకుండా తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో గెలుపును అందుకోగలిగే బుద్ధి కుశలత ఉండాలి. పైవన్నీ తెలిసి ఇంప్లిమెంట్ చేసి భేష్ అనిపించిన కారణజన్ములు, భారత ప్రధానమంత్రి మాన్యశ్రీ నరేంద్రమోడీకి భారత ప్రజలు ఋణపడి ఉంటారు.జై శ్రీరామ్ జై భారత్

# పేరుకే మినరల్.. అంతా జనరల్.

**-నో ల్యాబ్...నో టెస్టింగ్.**
**- ఎర్రబెల్లిగూడెంలో అక్రమ మినరల్ వాటర్ దందా.**
**-అనుమతి లేకుండానే నడుస్తున్న వాటర్ ప్లాంట్.**
**-ప్రజల ఆరోగ్యంతో చెలగాటం**
**-వాటర్ తాగి మోకాళ్ళ నొప్పులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు.**
**-చోద్యం చూస్తున్న అధికారులు.**
**-అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామస్తులు.**

మహబూబాబాద్ కేరళ ప్రతినిధి, మే15, (నిజం చెప్తాం న్యూస్).మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెంలో శ్రీ వెంకటేశ్వర మినరల్ వాటర్ ప్లాంట్ ఇష్టారాజ్యంగా నడుస్తోంది. అనుమతి లేకుండానే గత నాలుగేళ్లుగా ఈ అక్రమ మినరల్ వాటర్ ప్లాంట్ దందా సాగిస్తున్నారు. పేరుకే మినరల్ ప్లాంట్ కానీ అంతా జనరల్ వాటర్ తో దందా సాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎలాంటి జిపి అనుమతులు, ఐ ఎస్ ఐ ప్రమాణాలు, వాటర్ టెస్టింగ్ టెస్టింగ్ కోసం ల్యాబ్ టెక్నీషియన్ తీసుకోకుండానే వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని గ్రామస్తుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. అపరిశుభ్ర క్యాన్‌లలో క్వారీలకు, గ్రామస్తులకు సరఫరా చేసిరోజుకు రూ వేలల్లో, నెలకు లక్షల్లో వ్యాపారం చేస్తున్నారని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా మినరల్ వాటర్ వ్యాపారం నిర్వహిస్తున్నా, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నా పట్టించుకునే నాధుడు లేడని స్థానికులు వాపోతున్నారు. గత నాలుగేళ్లుగా నీళ్ల వ్యాపారం జరుగుతున్నా స్థానిక పంచాయితీ సెక్రటరీ గాని లేదా అధికారులు గాని ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్లాంట్ల ఏర్పాటుకు నిబంధనలు వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నిర్దేశించిన ప్రమాణాలు పాటించాల్సి ఉంటుంది. మినరల్ వాటర్ ప్లాంట్‌ల ఏర్పాటుకు పలు శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. మొదట పరిశ్రమలశాఖ, ఫుడ్‌సెక్యూరిటీ, విద్యుత్‌శాఖ, మున్సిపల్ లేదా సంబంధిత గ్రామ, మండల అధికారుల అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఐ ఎస్‌ఐ, గ్రౌండ్ పొల్యూషన్ శాఖ ఇలా మొత్తం 6 అనుమతులు పొందాల్సి ఉంటుంది. అదేవిధంగా నీటిని డబ్బాలలో నిం పే ముందు డబ్బాలను శు భ్రం చేయాలి. శుద్ధిచేసేటప్పుడు ఫ్రీ జర్ ఫిల్టరింగ్‌తో నీటిలో ఎలాంటి మలినాలు లేవని నిర్ధారణ అయ్యేంత వరకు ప్రతి రెండు నిమిషాలకు ఒకసారి నీటిని ప రీక్షించాలి. మలినాలు, బ్యాక్టీరియా లేకుండా శుద్ధిచేసే మెంబ్రియాలను వాడాలి. నీటిలో ఫ్లోరెట్‌శాతం 1.0 మిల్లీ గ్రాములలోపు ఉండేలా చూసుకోవాలి.కన్నెత్తి చూడని అధికారులుఎర్రబెల్లిగూడెంలో అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి యథేచ్ఛగా సాగుతున్నా.. అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడడంలేదు. నిబంధనలు పాటించకుండా నీళ్ల వ్యాపారం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రా



మ, మండల, తాలూకా స్థాయిలలో రాజకీయ నేతల ఒత్తిళ్లు నెలనెలా తాయిళాలు అందుకొంటున్న అధికారులు ఇవేమీ పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. వేసవి రాగానే వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నెలనెలా భారీగా మామూళ్లు అందజేయడం వల్లే అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. తనిఖీలు చేయాల్సిన శాఖల అధికారులు సైతం గమ్మున ఉంటున్నారం టే మామూళ్లు ఏ స్థాయిలో అందుతున్నాయో అర్థమవుతోంది. జిల్లా స్థాయి కమిటీ అనుమతితో ప్లాంట్లను ఏర్పాటు చేయాల్సి ఉండగా గల్లీస్థాయిలోనే వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు అనారోగ్యం బారినపడే అవకాశం ఇంకా ఎంతైనా ఉందని, బ్యాక్టీరియా వృద్ధి చెంది గొంతు నొప్పి, కలరా, ఇతర వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వైద్యు లు చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా అనుమతిలేని ఈ వా టర్ ప్లాంట్ పై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి బరిలో సల్మాన్ నిలుస్తాడా



కొత్తగూడ మండల రిపోర్టర్ మే 15(నిజం న్యూస్)కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సల్మాన్ పాషా కు అవకాశం కల్పించాలని కోరుతూ నేడు మండల కేంద్రం లో నిర్వహించిన పార్టీ సంస్థాగత కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు అయిన రవళి రెడ్డి లకు సల్మాన్ నామినేషన్ పత్రాన్ని అందజేశారు.సల్మాన్ 2004 నుండి 2008 వరకు ఉమ్మడి కొత్తగూడ మండలానికి ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడిగా పనిచేసినట్లు, 2009 నుండి 2012 వరకు యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎన్నికైనట్లు ,మరియు 2014 నుండి 2016 వరకు యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ అధ్యక్షుడిగా పని చేసి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేసినట్లు గా .మారిన రాజకీయ పరిణామాలకు దీటుగా కాంగ్రెస్ పార్టీ కి అనుబంధగానే ఉంటూ పార్టీ లో క్రియాశీలం గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.పార్టీ కి విదేయుడిగా ఉంటూఒక జర్నలిస్ట్ యూనియన్ కు అధ్యక్షుడిగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం పార్టీ నిర్వహిస్తున్న సంస్థగత ఎన్నికలలో భాగంగా తన నామినేషన్ ను పార్టీ పరిగణనలోకి తీసుకుని,అవకాశం ఇస్తే ఎల్లపుడూ పార్టీ కి కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు.ఏది ఏమైనా నికార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఐన సల్మాన్ కు అధిష్ఠానం అవకాశం కల్పిస్తుందా లేదా అనేది వేచి చూడాలి మరి.


# కాళేశ్వరం త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు





జయశంకర్ భూపాలపల్లి, మహదేవపూర్ (నిజం చెపుతాం) మే 15:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం త్రివేణి సంగమం వేద మంత్రోచ్ఛారణలతో మారుమోగుతోంది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి సంగంమంలో ఉదయం 5.44 నిమిషాలకు పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు వేకువ జామునే త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేశారు. త్రివేణి సంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ స%శీ%ప్రదాయానికే పరిమితమైన సరస్వతి పుష్కరాలు ఈ సారి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. గోదావరి, ప్రాణహిత నదులు కలిసిన చోట అంతర్వాహినిగా సరస్వతీ నది ఉద్భవించిన ప్రాంతంలో సరస్వతి పుష్కరాలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమణీ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతీ పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హజరయ్యారు.

# త్రివేణి సంగమ తీరంలో ప్రారంభమైన సరస్వతీ నది పుష్కరాలు





**-అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచిన కాళేశ్వర క్షేత్రం**
**-అంగరంగ వైభవంగా ప్రారంభమైన అంతర్వాహిని పుష్కరాలు**

కాళేశ్వరం - మహాదేవపూర్ (భూపాలపల్లి) మే 15 (నిజం చెపుతాం)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో, సరస్వతి పుష్కరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దక్షిణాది రాష్ట్రాల్లో ఏకైక క్షేత్రమైన త్రివేణి సంగమం కాళేశ్వరంలో, గురువారం ఉదయాన్నే త్రివేణి సంగమం తీరాన సరస్వతి నదికి పుష్కరుడుని ఆహ్వానించే కార్యక్రమం వైభవంగా జరిగింది. త్రివేణి సంగమ క్షేత్రం కాలేశ్వరం అరుదైన ఘట్టానికి వేదికగా నిలిచింది. మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఈ సరస్వతీ పుష్కరాలను నిర్వహిస్తోంది. ప్రాణహిత గోదావరి నదులు ఒకే చోట కలిసే ప్రాంతంలో అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించే ప్రాంతంలో గురువారం రోజున ఉదయం 5:44 నిమిషములకు సరస్వతీ పుష్కరాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. విఘ్నాతిపతి విగ్నేశ్వరునికి తొలి పూజలు చేసిన తర్వాత సరస్వతి నది పుష్కర మహోత్సవ వేడుకలకు అంకురార్పణ జరిగింది.శ్రీ గురుమదానానంద సరస్వతి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి పుష్కర స్నానాలు ప్రారంభించారు. సరస్వతీ నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, ఆయన సతీమణి దేవదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ పాల్గొన్నారు. వీరితోపాటు హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ట్రేడింగ్ కార్పొరేషన్ చైర్మన్ నహిత ప్రకాశ్ రెడ్డి మరియు పలువురు ప్రముఖులు సరస్వతి పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

# శ్రీ సువర్చలా సమేత ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

మచిలీపట్నం, మే 15, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.దమచిలీపట్నం పరాసుపేటలో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత ఆంజనేయ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 19 నుండి 24వ తేదీ వరకు నిర్వహించనున్నారు.అందులో భాగంగా 19న అంకురార్పణ,వాస్తుపూజ,వాస్తు హెూమం,20న విష్వక్సేన పూజ,బలిహారణ,నిత్యహెూమము,21న ఉదయం హనుమత్ యజ్ఞం,రాత్రి ఎదుర్కోలు ఉత్సవం,22న శ్రీ హనుమత్ జయంతి పురస్కరించుకొని ఉదయం విశేష అభిషేకాలు,రాత్రి స్వామివారి తీరు కళ్యాణ మహోత్సవం,ప్రత్యేక పూజలు జరగనున్నాయి.అలాగే 23న ఉదయం నవగ్రహ యజ్ఞం,రాత్రి శ్రీ స్వామివారి గ్రామోత్సవం,24న శ్రీ చక్ర స్నానం,మహా పూర్ణాహుతి,లక్ష తమలార్చన,ద్వాదశి ప్రదక్షిణాలు,పవళింపు సేవ తదితర కార్యక్రమాలు వున్నాయి.వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.

# సమాచార హక్కు చట్టం ప్రజా ఫిర్యాదులపై పౌరులకు పౌర సమాచారం సులభతరం చేయండిలి





మహబూబాబాద్ మే 15 టౌన్ రిపోర్టర్ ( నిజం చెప్తాం న్యూస్)పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ ప్రారంభమైంది ఈ శిక్షణ కార్యక్రమంలో డిపిఓ హరి ప్రసాద్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ సభల యొక్క సామర్థ్యాన్ని పెంచుటకు, గ్రామ సభలో ప్రజల యొక్క భాగస్వామ్యాన్ని పెంపొందించి, ప్రత్యేకించి మహిళా గ్రామసభలు నిర్వహించడం మరియు గ్రామాలలో పారదర్శక పాలన అందించటానికి, అలాగే సమాచార హక్కు చట్టం ప్రజా ఫిర్యాదులు ప్రజలకు సులభంగా సమాచారం అందించే విధంగా తీసుకోవలసిన అంశాలపై మరియు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 యొక్క ప్రధాన అంశాల మీద, మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీ, పిల్లల స్నేహ పూర్వక పంచాయతీలుగా తీర్చిదిద్దడానికి గ్రామంలో చేపట్టవలసిన ఆక్టివిటీస్, అంశాలు, ప్రణాళికల పై ప్రధానంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు అలాగే గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అధికారాలు మరియు పంచాయతీ రాజ్ చట్టం ద్వారా సంక్రమించిన అధికారాలు ప్రజా ప్రతినిధులకు గ్రామ ప్రజలకు మరియు గ్రామంలో పనిచేస్తున్న గ్రామస్థాయి ఉద్యోగులకు ఒక సమాచార భాగస్వామిగా వ్యవహరించుటకు పంచాయతీ కార్యదర్శుల యొక్క పాత్ర ఏ రకంగా ఉండాలని విషయాలపై శిక్షణ ఇచ్చారు ఈ శిక్షణ కార్యక్రమం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ శిక్షణ కార్యక్రమానికి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాదులో శిక్షణ పొందిన మీర్జా మునవర్ బేగ్ మండల పంచాయతీ అధికారి డోర్నకల్ మరియు డి మురహరి రావు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (రిటైర్డ్) మధిర పంచాయతీ కార్యదర్శులు రెండు రోజుల ట్రైనింగ్ కార్యక్రమానికి శిక్షకులుగా వ్యవహరిస్తున్నారు.

# పేదలకు కళ్ళజోళ్ళు దుస్తులు పంపిణీ..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు )మే 15:- కాకినాడ రామారావు పేటలో ఉన్న లయన్స్ క్లబ్ హాలులో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన 85 మంది పేదలకు కళ్ళజోళ్ళు, దుస్తులను ట్రస్ట్ కార్యదర్శి ఎన్ కళ్యాణి, ప్రసాద్ దంపతులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు బాదం బాలకృష్ణ మాట్లాడుతూ రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థుల ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. గురువారం సుమారు 85 మందికి కళ్ళజోళ్ళు, దుస్తులను పంపిణీ చేసామని బాదం చెప్పారు. ఇటువంటి సేవలకు దాతలు, ప్రజలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి డివిఆర్ జగన్నాధ రావు, సీమకుర్తి పాపారావు, చరణ్,




శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

**- కూటమి నాయకులు**

మచిలీపట్నం,మే 15, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.
కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఈనెల 16వ తేదీన తీరంగా యాత్రను నిర్వహిస్తున్నట్లు కూటమి నాయకులు పేర్కొన్నారు.స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో కూటమి నాయకులు మాట్లాడుతూ తెహాల్గాం ఉగ్రదాడి తరువాత భారత దేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయినందుకు గాను మచిలీపట్నంలో తి యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మన వీర జవాన్ల పోరాట ఫలితంగా పాకిస్థాన్ కాళ్ళ బేరానికి వచ్చిందని గుర్తు చేశారు.మన ఆడపడుచుల సిందూరాన్ని తుడిచిన ముష్కరులను వేటాడి మట్టు పెట్టిన మన వీర జవాన్ల పోరాట పటిమ ప్రపంచ దేశాలకు తెలిసి వచ్చిందని కొనియాడారు.శాంతి కాముకుల మైన భారతీయులపై విషం చిమ్మటానికే పాకిస్థాన్ ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.చివరకు అంతిమ విజయం భారత దేశానికే దక్కిందని అన్నారు.ఈ విజయం మన వీర జవాన్ల దని,వారిని గౌరవించుకోవటం కోసం తిరంగా యాత్రను స్థానిక కోనేరు సెంటర్ నుండి నిర్వహిస్తున్నట్లు



చెప్పారు.ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విజయమని,కావునా కుల, మతాలకు అతీతంగా కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ఇందులో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ పాషా,భారతీయ జనతా పార్టీ నాయకులు పంతం గజేంద్ర,ఘంటా సతీష్ కుమార్ నాయుడు,జనసేనా పార్టీ నాయకులు గెడ్డం రాజు,తదితరులు పాల్గొన్నారు.

## దొంగే... దొంగ దొంగ అన్నట్టుంది మాజీ మంత్రి వ్యవహారం





-

**అన్నదాతల అవస్థలకు కారణం బీఆర్ఎస్ పార్టీనే**

**-మిషన్లు లేని రేకుల షెడ్డుకు రైస్ మిల్లు అని అనుమతులు ఇచ్చిన ఘనత మీది**

**-150 రైస్ మిల్లులు నేడు బ్లాక్ లిస్టులో ఉన్నాయంటే ఆ పాపం మీది కాదా..**

**-అన్నదాతల అవస్థల పట్ల స్పందిస్తూ అధికారులను అనుక్షణం పర్యవేక్షిస్తున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**-వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్**

-ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 15 (నిజం చెపుతాం)గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పెబ్బేరు మండల మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి.పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీహరి రాజు, వనపర్తి మండల అధ్యక్షులు రవికిరణ్, ఖిల్లా ఘణపురం మండల నాయకులు రవినాయక్, యుగంధర్ రెడ్డి లు పాల్గొని మాట్లాడారు.వరి ధాన్యం కొనుగోళ్లపై మాజీ మంత్రి మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉందని గత పదేళ్లుగా ఇష్టానుసారంగా వ్యవహరించి 150 రైస్ మిల్లులను బ్లాక్ లిస్టులో చేర్పిన ఘనత మాజీ మంత్రిదేనని వారు పేర్కొన్నారు.నేడు వనపర్తి జిల్లాలో మునుపెన్నడూ లేని విధంగా 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన పనులు ఎంతో చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు.300 లారీలతో నిత్యం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం బస్తాల సేకరణ జరుగుతుందన్నారు.200ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన వనపర్తి మార్కెట్ యార్డులో వర్షపు నీరు నిలవడానికి కారకులు ఎవరు కమిషన్లు కక్కుర్తి పడిఇష్టానుసారంగా పనులు చేసిన మీరు నేడు నీతులు చెప్పడం హాస్యాస్పదం.ఏసీ రూముల్లో కూసోని ప్రెస్ నోట్లు రిలీజ్ చేయడం కంటే నిజ నిజాలను అధికారుల వద్ద తెలుసుకొని ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తే బాగుంటుందని మేం సూచిస్తున్నాం.హమాలీల ఇబ్బంది ఉన్న ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కొంతమంది హమాలీలను సొంతంగా ఏర్పాటు చేసి రైతులకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా చూసుకుంటున్నామని వారు అన్నారు.రైతులందరూ సంతోషంగా ఉన్న రైతుల ముసుగు తొడుక్కున్న కొందరు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ని అబాసు పాలు చేయాలన్న ఉద్దేశంతో ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు.అన్నదాతల గురించి ఆపసోపాలు పడే నాయకులు అవసరమైతే సమస్యల పరిష్కారానికి తగిన సలహాలు సూచనలు ఇస్తే బాగుంటుందని అవి చేయకపోగా ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయాలన్న ఉద్దేశంతో లేనిపోనివి సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు చేస్తూ పైశాచిక ఆనందం పొందడం బాగుండదని వారు హెచ్చరించారు.

## ఘనంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు శంకర్ నాయక్ పుట్టినరోజు వేడుకలు...

వెల్దండ (నిజం చెపుతాం )మే 15: వెల్దండ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బాణావత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మ దిన వేడుకలకు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి, పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాగూర్, బాలాజీ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకర్ నాయక్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతి లాల్ నాయక్, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, నాయకులు తక్కె ళ్ళపల్లి శేఖర్ పుల్లయ్య శ్రీని వాస్ యాదవ్ నారాయణ హరికిషన్ నాయక్ కార్డు రామ్ ఎండి అలీ రషీద్ పంతు నాయక్ ముదిగొండ రమేష్ నర్సింగ్ నాయక్ సుధీర్ లక్ష్మణ్ నాయక్ జయరాం నాయక్ రమేష్ గౌడ్ రఘు నాయక్



లాలూ నాయక్ అంజయ్య తదితరులు పాల్గొ న్నారు.

## కలెక్టర్ సాబ్ జర దేకో ఇదర్





కేవలం అధిక లోడ్ వెళితేనే తనిఖీలా? నిబంధనలకు విరుద్ధంగా(అక్రమంగా)తవ్వితే చర్యలు ఏమి ఉండవా అంటూ మండిపడుతున్నారు!ఉన్నత అధికారుల తీరే అలా ఉంటే తమను అడిగింది ఎవరు అన్నట్లు స్థానిక అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక అక్రమాలకు అండగా నిలుస్తోంది అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.అదే నిజం కాకపోతే గోదావరి సాక్షిగా జరుతున్న అక్రమ మైనింగ్ ను ఎందుకు అరికట్టడం లేదనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో నూతన ఇసుక పాలసీ, అక్రమాల కట్టడి అంటూ తెగ హడావుడి చేసిన రేవంత్ సర్కారు ఇప్పుడేందుకు మౌనం వహిస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇసుక అక్రమాలు ఇలాగే జరిగితే బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా స్పందించి ఇసుక ర్యాంప్ లో జరుగుతున్న అతిక్రమణపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. కరకట్టపై భారీ ఇసుక నిల్వలు చోద్యం చూస్తున్న అధికారులు కుదునూరు సమీపంలోని కరకట్టపై బారీగా ఇసుక నిల్వలు దర్శనమిస్తున్నాయి.కుదునూరు కేంద్రంగా సాగుతున్న ఇసుక ర్యాంప్ కు సంబంధించిన ఇసుక నిల్వలుగా తెలుస్తోంది.అయితే ఎటువంటి అనుమతులు లేకుండానే పెద్ద ఎత్తున ఇసుక నిల్వ చెయ్యడం అనేక విమర్శలకు తావునిస్తోందనే చెప్పాలి.సామాన్య ప్రజలు అటువైపు వెళితేనే ఆంక్షలు విధించే అధికారులు బారీగా ఇసుక నిల్వలు చేసినప్పటికీ నోరు విప్పడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇసుక కాంట్రాక్టర్లు ఇరిగేషన్ అధికారుల మధ్య లోపాయికారీ ఒప్పందాలు ఏమైనా జరిగాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైన అధికారులు స్పందించి అనుమతులు లేకుండానే ఇసుక నిల్వలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తున్నాయి.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 15 (నిజం చెపుతాం)ప్రొఫెసర్జయశంకర్తెలంగాణవ్యవసాయవిశ్వవిద్యాలయంలోవారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో నేడు ఏదుల మండలం చేన్నారం గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా డాక్టర్ మహేన్మరమ్మ మాట్లాడుతూ సాగునీటిని ఎలా ఆదా చేయాలి, పంట మార్పిడిని చేపట్టి సుస్థిర ఆదాయం ఎలా పొందాలి,అని వివరించారు అలాగే చెట్లకు పెంచడం వలన పర్యావరణాన్ని ఎలా కాపాడాలి విత్తన మందుల కొనుగోలు రసీదును భద్రపరిచా కోవాలి సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఫిరోజ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 15 (నిజం చెపుతాం) రేవల్లి మండలం, తల్పూనుర్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.సురేష్ తండ్రి కీ" శే" రాములు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ఇచ్చారు.మాజీ మంత్రి వెంట శివ రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కుర్మత్ రెడ్డి,గ్రామ అధ్యక్షుడు రాం చంద్రయ్య, కార్యకర్తలు సుధాకర్ రెడ్డి, రమేష్, అల్తాప్, మరియు తల్పునూరు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థిని సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 15 (నిజం చెపుతాం) ఎస్ఎస్సి పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన వనపర్తి మండలం,కిష్ట గిరి గ్రామానికి చెందిన బీ ఆర్ యస్ పార్టీ నాయకులు ఎం ఆంజనేయులు కుమార్తె ఎం.నవ్య ఈ విద్యార్థి నాగర్ కర్నూల్ జిల్లాలో ఉర్కొండ పెట్ ఎం జె బి స్కూల్ సెకండ్ గా 557 మార్కులు రావడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగినది భవిష్యత్తులో మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.లక్ష్యాన్ని నిర్ణయించుకొని కృషిచేస్తే జీవితం లో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నవారి ఉదాహరణలు గుర్తుచేశారు. మాజీమంత్రి వెంట ధర్మ నాయక్ వెంకటయ్య మాజీ సర్పంచ్ కొండయ్య చిట్యాల రాము, అంజి, తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల బదిలీలకు ఏపీ ప్రభుత్వం గ్రీన్సిగ్నల్...మార్గదర్శకాలు ఇవే!

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రియకు ఏపీ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఉద్యోగుల బదిలీలపై గతంలో విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మే 16వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల బదిలీలను చేపట్టేందుకు ఆర్థిక శాఖ అనుమతినిచ్చింది. ఇందుకు అనుగుణంగా, ఆయా ప్రభుత్వ శాఖల్లో బదిలీలకు సంబంధించిన అర్హతలు, ప్రాధాన్యతలపై విధివిధానాలతో కూడిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది.జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం... ఒకే స్థానంలో ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను కచ్చితంగా బదిలీ చేయాలని ఆదేశాలు వెలువడ్డాయి. అదేవిధంగా, పదోన్నతి పొందిన తర్వాత కూడా ఒకే ప్రాంతంలో ఐదేళ్లుగా కొనసాగుతున్న వారికి సైతం ఈ బదిలీలు వర్తించనున్నాయి. అయితే, ఐదేళ్ల లోపు సర్వీసు ఉన్న ఉద్యోగులు వ్యక్తిగత అభ్యర్థనల మేరకు బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు.కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న ఉద్యోగులకు బదిలీల నుంచి మినహాయింపు లేదా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. వచ్చే ఏడాది (2026) మే 31వ తేదీలోగా పదవీ విరమణ చేయనున్న ఉద్యోగులకు ఈ సాధారణ బదిలీల నుంచి మినహాయింపు లభిస్తుంది. దృష్టి లోపం కలిగిన (అంధులైన) ఉద్యోగులు



కోరుకుంటే, వారి బదిలీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మానసిక వికాస సమస్యలున్న పిల్లల తల్లిదండ్రులైన ఉద్యోగులకు, వారి విజ్ఞప్తి మేరకు బదిలీల్లో ప్రాధాన్యత కల్పిస్తారు.అంతేకాకుండా, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా విధులు నిర్వర్తించిన ఉద్యోగులకు, వారు కోరిన పక్షంలో బదిలీల్లో ప్రాధాన్యత దక్కుతుంది. వైద్యపరమైన కారణాలతో బదిలీ కోరే ఉద్యోగుల అభ్యర్థనలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. వితంతువులైన ఉద్యోగినులు వారి వినతి మేరకు బదిలీల్లో ప్రాధాన్యం పొందుతారు. భార్యాభర్తలైన ఉద్యోగులు (స్పౌజ్ కేసులు) ఒకేచోట లేదా సమీప ప్రాంతాల్లో పనిచేసేలా వారి బ

## క్రీడాకారుల్లో అందరి కంటే రిచ్ ఇతడే!

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం, పోర్చుగల్ స్టార్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో మరోసారి ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రీడాకారుడిగా నిలిచాడు. ప్రఖ్యాత ఫోర్బ్స్ పత్రిక తాజాగా విడుదల చేసిన 2025 సంవత్సరానికి గాను ప్రపంచంలోనే అత్యధిక పారితోషికం అందుకుంటున్న క్రీడాకారుల జాబితాలో రొనాల్డో అగ్రస్థానంలో నిలిచాడు. గత ఏడాది కాలంలో రొనాల్డో ఏకంగా 275 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో సుమారు 2295 కోట్ల రూపాయలు) ఆర్జించినట్లు ఫోర్బ్స్ తన నివేదికలో వెల్లడించింది. ఇది ఫోర్బ్స్ చరిత్రలోనే ఒక క్రీడాకారుడు ఆర్జించిన మూడో అత్యధిక వార్షిక మొత్తం కావడం గమనార్హం.రొనాల్డో ఆదాయ మార్గాలు, అల్ నాసర్ ఒప్పందంసౌదీ ప్రో లీగ్‌లో అల్ నాసర్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించడం ద్వారా రొనాల్డోకు భారీ ఆదాయం లభించింది.. ఇటాలియన్ క్లబ్ జువెంటస్ నుంచి అల్ నాసర్‌కు మారిన తర్వాత, అతడి వార్షిక వేతనం 200 మిలియన్ డాలర్లకు పైగా ఉంటుందని అంచనా. మైదానంలో ఆటతో పాటు, మైదానం వెలుపల కూడా రొనాల్డో వాణిజ్యపరంగా దూసుకుపోతున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు ప్రతిష్ఠాత్మక




బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరించడం, తన సొంత %జ=%7 బ్రాండ్ పేరుతో హోటళ్లు, పెర్ఫ్యూమ్‌లు, జిమ్‌లు వంటి వ్యాపారాల ద్వారా కూడా రొనాల్డోపై కాసుల వర్షం కురుస్తోంది. పోటీలో అందనంత ఎత్తులోఈ జాబితాలో రొనాల్డో దరిదాపుల్లో కూడా ఇతర క్రీడాకారులు లేకపోవడం అతడి వాణిజ్య శక్తిని స్పష్టం చేస్తోంది.